

ఈనాడు



ఒంగోలు 5-10-2024 శనివారం సిటీ సంపుటి 23 సంచిక 96

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 16+18 www.eenadu.net

Ongole, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Mahaboobnagar, Chennai, Bengaluru

మళ్లీ కదిలిన హార్బర్

ఇంతకాలం ఊరిస్తూ వస్తున్న ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనుల్లో మళ్లీ కదలిక వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూ సేకరణపై అధికారులు కదులుతున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో హార్బర్ నిర్మాణం తొలుత తీరప్రాంతంలోని పల్లెపాలెం వద్ద చేపట్టేందుకు ప్రతిపాదించారు. అక్కడి వాసుల అభ్యంతరాలతో పక్క గ్రామమైన పిన్నికవారిపాలెం వద్ద నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తాజాగా కలెక్టర్ ఆదేశాల మేరకు పల్లెపాలెం వద్ద భూ సేకరణకు మండల రెవెన్యూ అధికార యంత్రాంగం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది.

– న్యూస్‌టుడే, కొత్తపట్నం

▶ పల్లెపాలెం గ్రామంలోనే ఏర్పాటు

▶ భూ సేకరణ దిశగా ప్రతిపాదనలు ▶ అభ్యంతరాల స్వీకరణలో అధికారులు



తీర ప్రాంత మండలాలు: కొత్తపట్నం, నాగులుప్పలపాడు, ఒంగోలు, టంగుటూరు, సింగరాయకొండ

▶ జిల్లాలో తీర ప్రాంతం: 52 కిలో మీటర్లు

▶ మత్స్యకారులు: 20 వేల మంది సుమారు

▶ వ్యతిరేకతతో మొదటిలోనే ఆగి...: కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెం వద్ద ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపట్టనున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. తొలుత కె.పల్లెపాలెం వద్ద స్థలాన్ని ఉన్నతాధికారులు పరిశీలించారు. అక్కడ సముద్రపు ఒడ్డునే నివాసాలు ఉండటం.. భవిష్యత్‌లో తుపాను ఉద్ధృతి, పునరావాసం, వసతుల కల్పన వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి వాసులు నిర్మాణాన్ని వ్యతిరేకించారు. స్థల పరిశీలనతో పాటు, ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన రెవెన్యూ అధికారులను కూడా అడ్డుకున్నారు. ఈ పరిణామాలతో అప్పట్లో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం అక్కడ తాత్కాలికంగా నిలిచిపోయింది.

▶ అప్పట్లో ప్రకటనలకే పరిమితం...: గత రెండేళ్లుగా ఫిషింగ్ హార్బర్ నిర్మాణంపై వైకాపా ప్రభుత్వం పలుసార్లు ప్రకటన చేసింది. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారులు కూడా వెల్లడించారు. ఫిషింగ్ హార్బర్ నిర్మాణం ఎక్కువ శాతం సముద్రంలో చేపట్టినా... తీర ప్రాంతంలో వాహన రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ఎక్కువ విస్తీర్ణం అవసరం కానున్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. పల్లెపాలెం వాసులు వ్యతిరేకించిన నేపథ్యంలో పక్కనే ఉన్న తీర ప్రాంతాలైన పిన్నికవారిపాలెం, రంగాయపాలెం, పాదర్తి గ్రామాల వద్ద హార్బర్ నిర్మించేందుకు ప్రతిపాదించారు. సదరు భూమిని క్షేత్రస్థాయిలో పూర్వ జేసీ కె.శ్రీనివాసులు, ఆర్డీవో విశ్వేశ్వరరావు తదితరులు పరిశీలించారు. మరోపక్క హార్బర్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు అప్పట్లో అధికారులు ప్రకటించారు. కానీ గత రెండేళ్లుగా క్షేత్రస్థాయిలో అడుగులు ముందుకు పడలేదు.

నాయకుల చొరవతో అడుగులు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక నాయకులు ఫిషింగ్ హార్బర్ నిర్మాణంపై దృష్టి పెట్టారు. సదరు విషయాన్ని కొత్తపట్నం మండల నాయకులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ దృష్టికి తీసుకెళ్లారు. తొలుత ప్రతిపాదించిన విధంగానే పల్లెపాలెం వద్ద నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీంతో తాజాగా ఆ గ్రామంలోనే భూ సేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు రెవెన్యూ అధికారులు నిమగ్నమయ్యారు.



సుంకేసుల కొండపై రాళ్లుతేలి అధ్వానంగా ఉన్న ముంపు గ్రామాలకు వెళ్లే రహదారి

ఎన్నాళ్లకెన్నాళ్లకు

▶ ముంపు గ్రామాలకు రహదారి ▶ దశాబ్దాల తర్వాత అనుమతి

పెద్దారవీడు, న్యూస్‌టుడే:

గత అయిదేళ్లు ఆ రహదారిపై కనీసం తట్ట మట్టి పోసింది లేదు. ముంపు గ్రామాలకు రకరకాల హామీలను గుప్పించిన అప్పటి ప్రజాప్రతినిధులు.. అయిదేళ్లపాటు రాష్ట్ర మంత్రిగానూ పదవిలో ఉన్నారు. అయినా ఆ గ్రామాల వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. రాకపోకలకు సరైన రహదారి లేక గత కొన్నేళ్లుగా ముంపు గ్రామాల నిర్వాసితులు నరకయాతన అనుభవించారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక ఈ ఇబ్బందులను గుర్తించింది. ప్రయాణం సాఫీగా సాగేలా రహదారి నిర్మాణాన్ని మంజూరు చేస్తూ అనుమతులు ఇచ్చింది.

▶ రూ. 51 లక్షల నిధులు మంజూరు...: కూటమి ప్రభుత్వం రాగానే ముంపు గ్రామాలకు చెందిన తెదేపా నాయకులు సమస్యను తెదేపా నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబుకు వివరించారు. ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్వాసితులను అక్కడి నుంచి పునరావాస కేంద్రాలకు తరలించే వరకు ప్రస్తుతం నివసిస్తున్న గ్రామాల్లో వసతులు కల్పించాలని, రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన ప్రాజెక్టు, జిల్లా ఉన్నతాధికారులను కోరారు. గత కొన్నేళ్లుగా ఆయా గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక ఇబ్బందులు పడుతున్నారని, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టులో ముంపు గ్రామాలనే కారణంతో కనీసం రహదారి మరమ్మతులు చేయక పోవడం దారుణమని, రోడ్డు మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు వివరించారు. దీంతో స్పందించిన అధికారులు రూ.51 లక్షలు మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. పుచ్చకాయలపల్లి నుంచి సుంకేసుల వరకు సుమారు 3 కి.మీ ఈ రహదారిని నిర్మించనున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, వాహన చోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు నూకసాని బాధ్యతల స్వీకరణ



ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన నూకసాని బాలాజీ శనివారం ఉదయం 10.50 గంటలకు విజయవాడలోని ఆటోనగర్ ఏపీ టీడీసీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు జిల్లాలోని తెదేపా నాయకులు, కార్యకర్తలకు సమాచారం అందించారు.

మార్కాపురం అటవీ శాఖ డీడీగా సందీప్ కృపాకర్

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం డివిజనల్ అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా జి.సందీప్ కృపాకర్‌ను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. సందీప్ కృపాకర్ ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ఏపీఎఫ్‌డీసీ(సుబాబుల్ నర్సరీలు)కి సంబంధించి రీజినల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం డిప్యూటీ డైరెక్టర్‌గా కొనసాగుతున్న విగ్నేష్ అప్పావోను అనంతపురం డీఎఫ్‌వోగా నియమించారు. విగ్నేష్ అప్పావో 2021లో శ్రీశైలంలో సబ్ డీఎఫ్‌వోగా పని చేస్తూ బదిలీపై మార్కాపురం వచ్చారు. అప్పటి వరకు అధ్వానంగా ఉన్న డివిజనల్, క్షేత్ర, సెక్షన్ అధికారుల కార్యాలయాలను సుందరీకరించారు. అన్ని రేంజ్‌ల పరిధిలో అవినీతికి కొంతవరకు అడ్డుకట్ట వేశారు. ఎకో టూరిజంను అభివృద్ధి చేశారు. దోర్నాల నుంచి శ్రీశైలం వెళ్లే మార్గంతో పాటు అడవిలో ఎక్కడా ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసుకున్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా అథ్లెటిక్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు వెయ్యి మంది క్రీడాకారులు హాజరయ్యారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పర్యాటక శాఖామాత్యులు కందుల దుర్గేష్ పాల్గొని క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. అండర్-14, 16, 18, 20 విభాగాల్లో సాగుతున్న ఈ పోటీల్లో భాగంగా తొలిరోజు రన్నింగ్, త్రోయింగ్, జంపింగ్ విభాగాల్లో క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్చ్.. ఏ ఒక్కటీ అక్కరకు రాలేదు

▶ నిరుపయోగంగా గోదాములు ▶ గుదిబండగా గత ప్రభుత్వ నిర్ణయాలు

వైకాపా ప్రభుత్వం రైతులపాలిట తీవ్ర నిర్లక్ష్యం చూపిందనేందుకు గోదాములే నిదర్శనం. గ్రామాల్లోనే పంట ఉత్పత్తులు నిల్వ చేసుకోడానికి బహుళ ప్రయోజన సౌకర్య గోదాములు నిర్మిస్తున్నట్లు గత వైకాపా ప్రభుత్వం గొప్పలు చెప్పింది. జిల్లాలో మొదటి దశలో 13 గోదాముల నిర్మాణం చేపట్టగా వాటిలో ఎనిమిది పూర్తయ్యాయి. కేటాయించిన నిధులు సరిపోక విద్యుత్తు, ప్రహరీ గోడల నిర్మాణం పూర్తికాలేదు. వీటిని వినియోగించే పరిస్థితి లేకపోవడంతో నిర్మించి రెండేళ్లు గడిచినా ఏ ఒక్కటీ రైతులకు ఉపయోగ పడటం లేదు. కట్టిన గోదాములను వినియోగించే పరిస్థితి లేకపోగా ఆయా సహకార సంఘాలపై ఆర్థిక భారం పడింది. దీంతో అవి ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి.

–న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

▶ సంఘాలను రంగంలోకి దించి...: నాబార్డ్ రుణ సహాయంతో మార్కెటింగ్ శాఖ నోడల్ డిపార్ట్‌మెంట్‌గా వ్యవహరిస్తూ గ్రామాల్లో గోదాముల నిర్మాణం చేపట్టారు. పూర్తయ్యాక వాటిని సంబంధిత సొసైటీలకు అప్పగించాలనేది నిబంధన. 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల వాటికి రూ.45 లక్షలు, వెయ్యి టన్నులు సామర్థ్యం ఉన్న వాటికి రూ.75 లక్షలు యూనిట్ ఖరీదుగా అంచనా వేశారు. అయ్యే ఖర్చులో పది శాతం సంబంధిత సంఘం చెల్లించాలి. సొసైటీ వద్ద డబ్బులు లేని పక్షంలో ఆ పది శాతం ప్రభుత్వం రుణంగా అందజేస్తుంది. ప్రతినెలా సంఘం నిధుల నుంచి ఈఎంఐ కట్టాలి. 2021 సంవత్సరంలో మంజూరు ఉత్తర్వులిచ్చారు. ఉమ్మడి ప్రకాశంలో స్థల సౌకర్యం ఉన్నవారు గోదాములకు ఆమోదం తెలపాలని కోరగా 300 సంఘాల నుంచి ప్రతిపాదనలు అందాయి. మొదట వ్యవసాయ శాఖ ద్వారా నిర్మాణాలు చేపట్టాలనే ప్రతిపాదన వచ్చింది. సొసైటీలకైతే మొత్తం నాలుగు శాతం వడ్డీలో మూడు శాతం రాయితీ ఇస్తామని నాబార్డ్ తెలపడంతో సొసైటీలను రంగంలోకి దించారు. గోదాములను అద్దెలకు ఇచ్చుకొని ఆర్థికాభివృద్ధి పొందవచ్చని సూచించారు.



చిమట సహకార సంఘం పరిధిలో నిర్మించి వినియోగించకుండా ఉంచిన గోదాము

▶ ఆలస్యంతో పెరిగిన వ్యయ భారం...: గోదాముల నిర్మాణంలో ఆశించింది ఒకటైతే క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా మారాయి. జిల్లాలో 300 గోదాముల నిర్మాణానికి నాబార్డ్ రుణం ఇవ్వడానికి ముందుకొచ్చింది. తొలిదశలో 13 చోట్ల ప్రారంభించారు. వాటిలో ఎనిమిది చోట్ల నిర్మాణాలు చేపట్టారు. చిమట, నాగంబొట్లవారిపాలెం, రేగడపల్లి, మురారివారిపాలెం, కనిగిరి, ఉమామహేశ్వరపురం, రామాపురం, ముటుకులలో గోదాములు నిర్మించారు. 2022లో మొదలు పెట్టిన నిర్మాణాలు ఎన్నికల ఏడాది 2024కు పూర్తయ్యాయి. రెండేళ్ల ఆలస్యం వల్ల అంచనా వ్యయం పెరిగిపోయింది. దీంతో గోదాముకు అవసరమైన ఇతర సౌకర్యాలు కల్పించలేదు. విద్యుత్తు, అప్రోచ్ రోడ్డు, ప్రహరీల నిర్మాణాలకు మరో రూ.15 లక్షలు అవసరమని అంచనా వేశారు. ఇంతలో ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారిపోయింది. నాబార్డు ఇచ్చిన రుణాన్ని వాయిదాల పద్ధతిలో ఆయా సొసైటీలు చెల్లించాల్సి ఉంది. నిరుపయోగంగా మారిన గోదాములకు ఏడాదికి సుమారు రూ.2.50 లక్షలు చొప్పున ఈఎంఐ చెల్లించాల్సి వస్తుండటం సొసైటీలకు భారంగా మారింది.



చిన్నారిని అప్పగించే ముందు ఆప్యాయంగా చూస్తున్న కలెక్టర్

మూడేళ్ల తర్వాత ఆ ఇళ్లకు బోసినవ్వులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన నలుగురు దంపతులు ఒంగోలు శిశుగృహలోని పిల్లలను దత్తత తీసుకునేందుకు 2021లో దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం వారి వివరాలు పరిశీలించి చిన్నారులను అప్పగించేందుకు ఎంపిక చేశారు. ఈ మేరకు సదరు దంపతులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆధ్వర్యంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు పిల్లలను శుక్రవారం అప్పగించారు. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ.. చిన్నారుల కోసం తాము మూడేళ్లుగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఇంతకాలానికి తమ ఇళ్లలో బోసి నవ్వులు విరియనుండటంపై భావోద్వేగానికి గురయ్యారు. దత్తతకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు.




దత్తత తీసుకున్న దంపతులతో కలెక్టర్ తమీమ్ అన్సారియా

కట్టబోతే దొరకని ఇసుక

▶ తవ్వకాలకు లభించని అనుమతులు ▶ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు

అవసరమైన వారికి పారదర్శకంగా ఇసుక అందజేయాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఉచిత విధానం తెచ్చింది. ఇంతవరకు బాగానే ఉంది. జిల్లాలో అధికారిక రీచ్‌లు లేకపోవడం.. పట్టా భూముల్లో ఇంకా తవ్వకాలకు అనుమతులు లభించకపోవడం.. స్టాక్ పాయింట్లు ఖాళీ అవడంతో వినియోగదారుడికి ఇసుక లభించడం లేదు. ఇదే అదునుగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఇష్టారీతిన అధిక ధరలకు విక్రయించి జేబులు నింపుకొంటున్నారు. - ఈనాడు, ఒంగోలు



నాగులుప్పలపాడు పోలీసులు ఇటీవల స్వాధీనం చేసుకున్న ఇసుక టిప్పర్

▶ రోజుల్లోనే స్టాక్ పాయింట్లు ఖాళీ...: గత ప్రభుత్వంలో ఇసుకాసురులు ఇష్టారీతిన వ్యవహరించారు. కట్టడాలకు ఇసుక కావాలంటే వైకాపా మద్దతుదారులు, అక్రమ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి కల్పించారు. ట్రాక్టర్ ట్రక్కు రూ.5 వేలకు కొనుగోలు చేయాల్సి వచ్చేది. దూరాన్నిబట్టి ఆ మొత్తం రూ.7 వేలు కూడా పలికేది. ఈ భారం మోయలేక నిర్మాణాలు నిలిచిపోయాయి. భవన నిర్మాణ కార్మికులు పనుల్లేక రోడ్డున పడ్డారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక ఉచితంగా ఇసుక ఇచ్చేందుకు సిద్ధమైంది. ఆ మేరకు తొలుత స్టాక్ పాయింట్లలో నిల్వ ఉన్న ఇసుకను టన్ను రూ.247 చొప్పున నామమాత్రపు ధరకు అందించింది. ఒంగోలు, జరుగుమల్లిలోని స్టాక్ పాయింట్లలో ఉన్న 43 వేల టన్నుల ఇసుక రోజుల వ్యవధిలోనే ఖాళీ అయింది. ఆ తర్వాత గత నెలలో ఉచిత విధానాన్ని ప్రకటించింది. సొంత అవసరాలకు సమీపంలోని రీచుల నుంచి ఎద్దులబండి, ట్రాక్టర్లతో ఉచితంగా తెచ్చుకోవచ్చని ప్రకటించింది.

▶ కొరత సృష్టించిన పరిస్థితులు...: ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో 260 ప్రాంతాల్లో ఇసుక నిల్వలను అధికారులు గుర్తించారు. అయినప్పటికీ ఆయా చోట్ల తవ్వకాలకు ఇంకా అనుమతులు ఇవ్వలేదు. దీంతో ఓ వైపు స్టాక్ పాయింట్లలో లేకపోవడం.. మరోవైపు తవ్వుకునేందుకు అనుమతులివ్వకపోవడం వంటి పరిణామాలు జిల్లాలో ఇసుక కొరతను సృష్టించాయి. ఈ పరిస్థితులతో భవన నిర్మాణ కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక హామీని అమలుచేయాలని, ఇసుక లభించేలా చూడాలని కోరుతున్నారు.

▶ అక్రమ రవాణాకు పడని అడ్డుకట్ట...: జిల్లాలో నెలకొన్న కొరత పరిస్థితులు కొందరికి కాసులు కురిపిస్తున్నాయి. ఇసుక నిల్వలున్న మండలాల్లో అక్రమంగా తవ్వి తరలిస్తున్నారు. దూరాన్నిబట్టి ట్రాక్టర్ ఇసుక రూ.5 వేల నుంచి రూ.7 వేలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొత్తపట్నం, ఒంగోలు, నాగులుప్పలపాడు, మద్దిపాడు, తాళ్లూరు, చీమకుర్తి, ముండ్లమూరు, కొండపి, పొన్నలూరు, టంగుటూరు, జరుగుమల్లి ప్రాంతాల్లో ఈ అక్రమం జోరుగా సాగుతోంది. అడ్డుకట్ట వేసే దిశగా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇసుక తవ్వకాలకు వెంటనే అనుమతులు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.



పోలవరం నుంచి చీమకుర్తి వైపు టిప్పర్‌లో అక్రమంగా తరలిపోతున్న ఇసుక



సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పేర్ని నాని.. చిత్రంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి

అధికార పార్టీ అహంకారాన్ని చూస్తూ ఊరుకోం...

ఒంగోలు, న్యూస్‌టుడే: 'అధికారంలో ఉన్నామని కూటమి నాయకులు విర్రవీగుతున్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని వైకాపా నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తున్నారు. అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. మా కార్యకర్తలు తిరగబడితే కూటమి నేతలు చెట్టుకొకరు, పుట్టకొకరుగా పారిపోతారు..' అని మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యానించారు. వైకాపా జిల్లా నూతన అధ్యక్షుడిగా దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ సభ ఒంగోలులోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పేర్ని నాని హాజరై మాట్లాడారు. పలు పార్టీలతో కూటమి కట్టి, ఈవీఎం డబ్బాలను మార్చి తెదేపా అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత వారు ఇచ్చిన హామీలను పక్కనబెట్టి వైకాపా నాయకులు, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. అధికారం ఉన్న అయిదేళ్లూ అన్నీ అనుభవించి ఎన్నికల్లో ఓటమి చెందగానే కొందరు జగన్‌కు వెన్నుపోటు పొడిచి కూటమి చెంతనే చేరారని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపై పరోక్షంగా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను సీఎం చేసేంతవరకు కార్యకర్తలు విశ్రమించకూడదని సూచించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీ పునర్ వైభవానికి కృషి చేస్తానని చెప్పారు. అంతకుముందు చీమకుర్తి నుంచి ఒంగోలు వరకు బూచేపల్లి భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటపర్తి చంద్రశేఖర్, మాజీ మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కుందురు నాగార్జునరెడ్డి, నాయకులు కొమ్మూరి కనకారావు మాదిగ, జూపూడి ప్రభాకర్, దద్దాల నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు సూక్ష్మ నీటిపారుదల పరికరాలు


ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అర్హులైన రైతుందరికీ సూక్ష్మ నీటిపారుదల పరికరాలు అందించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా సంబంధిత కంపెనీలకు స్పష్టం చేశారు. ఒంగోలు ప్రకాశం భవన్‌లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయా కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆసక్తి చూపుతున్న రైతులు త్వరగా తమ వాటా నగదును చెల్లించే దిశగా చర్యలు చేపట్టాలని పీడీని ఆదేశించారు. తద్వారా పరిపాలనాపరమైన అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రధానంగా సూక్ష్మ నీటిపారుదల సాగు ఎక్కువగా ఉన్న పశ్చిమ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులకు నాణ్యమైన పరికరాలు సమకూర్చడంతో పాటు, సకాలంలో అందించాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటివరకు 24 వేల మంది రైతులు సూక్ష్మ నీటిపారుదల పరికరాల కోసం నమోదు చేసుకున్నట్లు కలెక్టర్‌కు ఏపీఎంఐపీ పీడీ పీవీ.రమణ వివరించారు.




సమీక్షా సమావేశానికి హాజరైన అధికారులు, కంపెనీల ప్రతినిధులు

కొండను తొలిచి.. రాచబాటగా మలిచి

పెద్దారవీడు మండలం కుంట కూడలి నుంచి దోర్నాల వరకు 765 నంబరు జాతీయ రహదారి విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. అందులో భాగంగా కుంట కూడలి సమీపంలో ఘాట్ విస్తరణ పనులు చేపడుతున్నారు. గతంలో రెండు కొండల మధ్యలో చిన్నపాటి రహదారి ఉండేది. ప్రస్తుతం విస్తరణ పనుల్లో భాగంగా కొండను మరింత తవ్వి చదును చేశారు. ఈ నిర్మాణం పూర్తయితే శ్రీశైలం- కర్నూలుకు ప్రయాణ సమయం, దూరం తగ్గనుంది. – ఈనాడు, ఒంగోలు



జై బాల.. జైజై బాల



దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు త్రిపురాంతకం బాలాత్రిపురసుందరీదేవి ఆలయంలో వైభవంగా సాగుతున్నాయి. అమ్మవారు బ్రహ్మచారిణి అలంకరణలో హంస వాహనంపై శుక్రవారం రాత్రి భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితుల నేతృత్వంలో తొలుత పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులు జైబాల.. జై జై బాల అంటూ భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఉత్సవమూర్తికి పవళింపు సేవ చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మూడో రోజైన శనివారం చంద్రఘంట అలంకారంలో వ్యాఘ్ర వాహనంపై కనువిందు చేయనున్నారు.

– న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం

తల్లీ.. కనక మహాలక్ష్మి



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గిద్దలూరులోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి మూలవిరాట్, ఉత్సవ విగ్రహాలను రూ.1.24 కోట్ల నగదుతో శుక్రవారం అలంకరించారు. ధనలక్ష్మీదేవిగా అలంకరించి భక్తులు పూజలు చేశారు. దర్శి పట్టణం అద్దంకి రోడ్డులో కనకదుర్గమ్మను రూ.42 లక్షల విలువైన కరెన్సీ నోట్లతో మహాలక్ష్మిగా అలంకరించారు.

– న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం, దర్శి

స్టాఫ్ నర్సులకు ఉద్యోగోన్నతి



గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖలో స్టాఫ్ నర్సులుగా పని చేస్తున్న వారిలో అర్హులైన వారికి హెడ్ నర్సులుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకురాలు సుచిత్ర శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో ఆరుగురిని గుంటూరు జీజీహెచ్, ఇద్దరికి ఒంగోలు, మరొకరికి నెల్లూరు కేటాయించారు. గత జూన్ నుంచి వీరు ఉద్యోగోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు మూడు నెలల తర్వాత లభించినట్లైంది.

ఓడరేవుల అభివృద్ధితో ఉపాధి అవకాశాలు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: 'విస్తారమైన తీరప్రాంతం మన రాష్ట్రం సొంతం. సహజ సిద్ధమైన వనరులను సద్వినియోగం చేసుకుంటాం. ఓడరేవుల అభివృద్ధితో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం..' అని మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధి చెందిన సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. తొలుత స్వామిని దర్శించుకుని వేద పండితుల నుంచి ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం సత్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించారని అన్నారు. నమ్మకాన్ని నిలుపుకొనేలా పని చేస్తానని తెలిపారు. గత వైకాపా పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్తంగా మారాయని.. వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు వ్యాపార రంగాన్ని అభివృద్ధి చేసి ఆదాయ వనరులు సమకూర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ దిశగా తనవంతు కృషిచేస్తానని అన్నారు. మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామితో కలిసి కొండపి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు సింగయ్య, కృష్ణ, మించల బ్రహ్మయ్య, చంటి, హరిబాబు, బ్రహ్మేశ్వరరావు తదితరులు ఉన్నారు.



ఆలయంలో వేద పండితుల నుంచి ఆశీర్వచనాలు అందుకుంటున్న సత్య

శ్రీరామునికి కిరణాభిషేకం



కురిచేడు, న్యూస్‌టుడే: సూర్యోదయ సమయంలో కిరణాలు కోదండ రామాలయంలోని శ్రీరామ చంద్రుని మూల విరాట్టును తాకాయి. ఈ సంఘటన కురిచేడు మండలం పొట్లపాడులో శుక్రవారం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పరిసర ప్రాంత గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో ఆలయం వద్దకు చేరుకున్నారు. కోదండ రాముల స్వామిని కనులారా దర్శించుకుని పులకించారు. అనంతరం పూజలు చేశారు. ఈ విషయమై ఆలయ పూజారి ప్రసాదాచార్యులు మాట్లాడుతూ.
. సూర్యకిరణాలు మూల విరాట్‌ను తాకడాన్ని సూర్యకిరణ స్పర్శ అంటారని.
. ఇది ఇక్కడి ఆలయంలో అరుదుగా చోటుచేసుకుంటుందని తెలిపారు.

నేను చెప్పినట్లు ఉద్యోగుల్ని బదిలీ చేయలేదు

◗ హైకోర్టులో జడ్పీ ఛైర్‌పర్సన్ వ్యాజ్యం

ఈనాడు, అమరావతి: తానిచ్చిన జాబితా ప్రకారం జడ్పీ, మండల ప్రజా పరిషత్ పరిధిలోని ఉద్యోగుల బదిలీ ప్రక్రియను చేపట్టలేదంటూ ప్రకాశం జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఇందుకు సంబంధించి ప్రతివాదులకు హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని అందులో ఆదేశించింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, ప్రకాశం జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈవో, ఉప సీఈవో హనుమంతరావు, పూర్వ సీఈవో మాధురికి ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. దసరా సెలవుల తర్వాత ఈ వ్యాజ్యంపై విచారణ చేపడతామని న్యాయస్థానం పేర్కొంటూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అంతకు ముందు చేపట్టిన విచారణలో పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. పరిపాలనా అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు, ఆఫీసు సబార్డినేట్లు తదితర ఉద్యోగుల బదిలీ విషయంలో పిటిషనర్ జడ్పీ ఛైర్‌పర్సన్ సిద్ధం చేసిన జాబితాలోని కొన్ని పేర్లను పక్కన పెట్టి.
. మిగిలిన వారిని బదిలీ చేశారని తెలిపారు. పిటిషనర్ జాబితా ప్రకారం బదిలీలు చేసేలా ఒంగోలు జడ్పీ సీఈవో, ఉప సీఈవోలను ఆదేశించాలని కోరారు.

వైవిధ్య సిరి.. అరుదైన వృక్షాలకు ఊపిరి



వైవిధ్య ఉద్యానవనంలో పెంచుతున్న అరుదైన మొక్కలు

▶ అంతరించిపోతున్న మొక్కలకు ఆలంబన ▶ దర్శి, కురిచేడుల్లో పార్కుల ఏర్పాటు

పర్యా'హరణం'తో కానరాని వర్షం..భారీ ఉష్ణోగ్రతలతో పెరిగిపోతున్న భూతాపం..గత కొన్నేళ్లుగా మానవ తప్పిదాలతో అరుదైన ఎన్నో వృక్షాలు అంతరించిపోతున్నాయి. ఈ నేపథ్యంలో వాటి సంరక్షణకు జిల్లాలో ఏర్పాటుచేసిన వైవిధ్య పార్కులు సత్ఫలితాలిస్తున్నాయి. ఈ పైలెట్ ప్రాజెక్టులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటున్నాయి.



దర్శి ఏఎంసీలో పెంచిన వృక్షజాలం విహంగ వీక్షణం

న్యూస్‌టుడే, దర్శి :

జిల్లాలో తొలిసారిగా 2020లో దర్శి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో గాడ్ ప్రే ఇండియా లిమిటెడ్ (జీపీఐ) సహకారంతో ఎఫర్డ్ సంస్థ మద్దతుతో అరుదైన వృక్షాల సంరక్షణకు శ్రీకారం చుట్టారు. అనంతరం 2021లో కురిచేడు ఏఎంసీలో మరో ప్రాజెక్టును ప్రారంభించి శాస్త్రవేత్తల పర్యవేక్షణలో మరికొన్నింటిని సంరక్షిస్తున్నారు. వృక్ష వైవిధ్యాన్ని కాపాడటం, అరుదైన మొక్కలను పెంచి పోషించడం ఈ రెండు పార్కుల లక్ష్యం. భవిష్యత్తులో ఇలాంటి వృక్ష వైవిధ్య ఉద్యానవనాలను పట్టణ, పాక్షిక పట్టణీకరణ చెందిన ప్రాంతాల్లో నెలకొల్పే దిశగా ఆలోచనలు చేస్తున్నారు.

వేల మొక్కలు వేసి..

దర్శి ఏఎంసీలో మొత్తం 7.25 ఎకరాల్లో డిసెంబర్ 2019లో వృక్ష వైవిధ్య పార్కును ప్రారంభించి 2020 మార్చి చివరి నాటికి మొక్కలు నాటే ప్రక్రియ పూర్తి చేశారు. ప్రతిపాదించిన స్థలంలో పలు రకాలకు చెందిన 2045 మొక్కలను నాటి అవి ఏపుగా పెరిగేలా సంరక్షణ చర్యలు చేపట్టారు. అంతరించిపోతున్న, ఔషధ గుణాలున్న 12 రకాల మొక్కలను నిర్దేశిత స్థలాల్లో నాటారు. ఈ విధానం విజయవంతం కావడంతో ఇరు సంస్థలు రెండో పార్కును కురిచేడు ఏఎంసీలో ప్రతిపాదించి 5 ఎకరాల్లో ఏర్పాటు చేసే నిమిత్తం ఆయా సంస్థలకు అప్పగించారు. 2020లో ప్రారంభించి 2021 మార్చి నాటికి 2,515 మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపడుతున్నారు.

ఒక్కోచోట.. ఒక్కో రకం..

ఈ ఉద్యానవనాల్లో ఒక్కో బ్లాకులో ఒక్కో రకమైన సంప్రదాయ జాతులకు చెందిన మొక్కలను నాటారు. స్థానికంగా ఉన్న జాతులతో పాటు దేశంలోనే ప్రసిద్ధి చెందిన కడియం, ఇతర నర్సరీల నుంచి మొక్కలను తీసుకొచ్చి నాటారు. బాదం, రావి, నేరేడు, వేప, పొగడ, కానుగ, బసంత్‌రాణి, దేవకాంచన, నిద్ర గన్నేరు, ఉసిరి, చింత, కుంకుడు, జమ్మి, మారేడు, అత్తి, వెలగ, తెల్లమద్ది, నాగమల్లి, మారేడు వంటి మొక్కలు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బ్లాకుల్లో నాటారు. రోడ్లకు ఇరువైపులా సరుగుడు, అశోక, వక్క, వేప వంటి మొక్కలు నాటి నీరు పుష్కలంగా అందేలా ఏర్పాట్లు చేశారు.

రైతులకు ఎంతో ప్రయోజనకరం

రైతులు వ్యవసాయం చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధాన పర్యావరణ అసమతౌల్యమే. దీంతో ఎన్నో వృక్షాలు అంతరించిపోతున్నాయి. వాటి పునరుద్ధరణే ఈ పార్కుల ఏర్పాటు వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం.

– జాస్తి వెంకట శ్రీనివాసరావు, ఎఫర్డ్ సంస్థ ప్రతినిధి

ఓటర్ల దరఖాస్తులు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో శ్రీలత, చిత్రంలో ఉపకలెక్టర్ వెంకట త్రివినాగ్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలకు సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు లోపు వచ్చిన దరఖాస్తులను రెండు రోజుల్లో పరిష్కరించాలని డీఆర్వో శ్రీలత సూచించారు. ఓటర్ల జాబితా తయారీపై స్థానిక కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో శుక్రవారం అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాఠశాలల్లో నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల ప్రాంతాలు, పేరు మార్పులపైనా, ఆయా కేంద్రాల్లోని సౌకర్యాలపైనా చర్చించారు. జిల్లాలో ఎనిమిది పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పు, ఒక పోలింగ్ కేంద్రాన్ని మార్పు చేసినట్లు వివరించారు. సమావేశంలో మార్కాపురం ఉపకలెక్టర్ వెంకట త్రివినాగ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు సత్యేంద్రబాబు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికల్లో భాజపా ప్రభుత్వం అత్తెసరు మార్కులతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా పరిశీలకులు సత్యేంద్రబాబు ఎద్దేవా చేశారు. శుక్రవారం కొండపి పంచాయతీరాజ్‌శాఖ అతిథిగృహంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పసుమర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయనతో పాటు జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యేంద్రబాబు మాట్లాడుతూ గ్రామస్థాయిలోనూ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై దృష్టి సారించినట్లు చెప్పారు. రాహుల్ గాంధీ సుదీర్ఘ పాదయాత్ర పార్టీకి కొత్త ఉత్సాహాన్నిచ్చిందని, కేంద్రంలో బలమైన ప్రతిపక్ష పార్టీగా అవతరించిందన్నారు. వైఎస్ షర్మిల పీసీసీ అధ్యక్షురాలు కావడంతో పార్టీకి పూర్వ వైభవం వస్తోందన్నారు. ప్రస్తుతం జిల్లా, నగర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నియమించారన్నారు. త్వరలోనే మండల, గ్రామ స్థాయి నియామకాలు చేపడతామన్నారు. పార్టీ బలోపేతంలో భాగంగా శుక్రవారం కొండపి, దర్శి, కనిగిరి నియోజకవర్గాల్లో సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మన్నం ప్రసన్నరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు రెహానా బాను, మండల అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనువాసులు, సంతనూతలపాడు ఇన్‌ఛార్జి విసేష్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ చట్టాలు పక్కాగా అమలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన తప్పనిసరి అని కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. ఒంగోలులోని పోలీసు శిక్షణ కేంద్రంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఎంపీడీవోలు, ఈవోఆర్డీలు, డీఎల్‌పీవోలకు మూడు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేయాలన్నారు. మండల స్థాయిలో జరిగే కార్యక్రమాలను అమలు, పర్యవేక్షించడం పూర్తిగా ఎంపీడీవోలపై ఉందన్నారు. ప్రభుత్వ పరమైన లక్ష్యాలను ప్రాధాన్య క్రమంలో నిర్దేశించడం జరుగుతుందని వివరించారు. లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చెంచుల అభివృద్ధి కోసం 'పీఎం జన్‌మన్' కార్యక్రమం కింద పలు కార్యక్రమాలు జరుగుతున్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు సేవలు అందించడంలో ఎవరూ అలసత్వం వహించరాదని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీవో ఉషారాణి, జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం ప్రధానాచార్యులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జిల్లా సమ్మిళిత అభివృద్ధిపై దృష్టి

ఒంగోలు గ్రామీణం : జిల్లా సమ్మిళిత అభివృద్ధిపై దృష్టి పెట్టినట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. 'స్వర్ణాంధ్ర-2047' దార్శనిక పత్రం రూపకల్పనపై పలు సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో స్థానిక ప్రకాశం భవన్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా అభివృద్ధికి సూచనలు, సలహాలు స్వీకరించారు. విద్య, వైద్యం, పర్యాటకం, సాంకేతిక, సమాచార వ్యవస్థ, నీటి పారుదల, పరిశ్రమలు, మార్కెట్ రంగాలపై దృష్టి పెట్టడం ద్వారా జిల్లాను అభివృద్ధి చేయొచ్చని వివరించారు. సముద్ర తీరం, గుండ్లకమ్మ, రామతీర్థం ప్రాజెక్టులతోపాటు, పశ్చిమ ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పశ్చిమ ప్రాంతంలో మిరప యార్డ్‌తోపాటు, ప్రతి మండలానికి ఓ జూనియర్ కళాశాల కేటాయించాలని కోరారు. సమావేశంలో సీపీవో వెంకటేశ్వర్లు, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

రెండో రోజు టెట్‌కు 457 మంది హాజరు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు రెండో రోజు 457 మంది హాజరయ్యారు. మొదటి రోజు ఉదయం, సాయంత్రం రెండు బ్యాచ్‌లో పరీక్షలు జరగ్గా, రెండోరోజు సాయంత్రం మాత్రమే జరిగింది. నాలుగు కేంద్రాల్లో కలిపి 520 మందికి గాను 457 హాజరయ్యారు.

క్రీడల్లో రాణించిన వారికి ప్రోత్సాహం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఏకేయూ పరిధిలో నిర్వహించే ఆటల పోటీల్లో రాణించిన విద్యార్థులకు అదనపు మార్కులు ఇవ్వడం ద్వారా వారిని ప్రోత్సహించాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ హరిబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో స్పోర్ట్స్ బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఆచార్యులతో పాటు కళాశాలల తరపున బోర్డు సభ్యులుగా ఉన్నవారు ఇంటర్ వర్సిటీ పోటీలు, ఖేలో ఇండియా పోటీలకు విద్యార్థులను సమాయత్తం చేయాలన్నారు. సుశిక్షితులైన క్రీడాకారులను తయారుచేయడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. సమావేశంలో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్ శివశంకర్, యోగి వేమన యూనివర్శిటి నుంచి రామసుబ్బారెడ్డి, జేఎన్‌టీయూకే కాకినాడ నుంచి శ్యామ్ కుమార్, వివిధ కళాశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డబ్బు కొట్టు.. ధ్రువపత్రం పట్టు

తర్లుపాడు రెవెన్యూ కార్యాలయంలో అవినీతి

తర్లుపాడు, న్యూస్‌టుడే: తర్లుపాడు రెవెన్యూ అధికారులకు లంచం ఇస్తేనే గానీ ఏ పని కావడం లేదు. ఏ ధ్రువపత్రాలపైన సంతకం చేయాలన్నా డబ్బు ఇవ్వాల్సిందే. దీంతో ఉన్నత విద్యకు వెళ్లాల్సిన విద్యార్థులతో పాటు చిన్నా చితకా ఉద్యోగాలకు వెళ్లాలనుకునే యువకులు సైతం రెవెన్యూ సిబ్బంది వేధింపులతో తల్లడిల్లుతున్నారు. తర్లుపాడు గ్రామానికి చెందిన అల్లాబక్షు తన కుమార్తెకు అవసరమైన నివాస ధ్రువపత్రం కోసం వారం రోజుల కింద దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తును వీఆర్వో, సీనియర్ సహాయకులతోపాటు డిప్యూటీ తహసీల్దార్ పరిశీలించారు. అయితే దీనిపై సంతకం చేయాలంటే కార్యాలయంలో పని చేస్తున్న ఒక చిరుద్యోగితో దరఖాస్తుదారుడి నుంచి రూ.1000 వసూలు చేయాలని తహసీల్దారు ఆదేశించారు. ఆ ఉద్యోగి ఈ విషయాన్ని అల్లాబక్షుకు చెప్పడంతో శుక్రవారం ఉదయం వెళ్లి తహసీల్దార్‌ను డబ్బు ఎందుకు ఇవ్వాలంటూ ప్రశ్నించారు..దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో అల్లాబక్షు బంధువులతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు.

పాత తేదీతో సంతకం పెట్టి ..

దిగివచ్చిన తహసీల్దార్ ధ్రువపత్రం మంజూరు చేశారు. అయితే పాత తేదీతో ఇచ్చారు. అప్పటికే డిప్యూటీ తహసీల్దార్ అక్టోబర్ 4వ తేదీన పరిశీలించి ఎంఆర్వోకు పంపినట్టు ఉంది. అదే పత్రంపై తహసీల్దార్ మాత్రం 3వ తేదీనే మంజూరు చేసినట్టు సంతకం చేసి ఇవ్వడం వెనుక ఆ అమ్మాయికి ఉద్యోగం రాకూడదనే కుట్రతోనే ఇలా ఇచ్చి ఉంటారనే అనుమానం వ్యక్తమవుతోంది.



ఆందోళన చేస్తున్న బాధితుడు, టీడీపీ నాయకులు

రైతుల సమస్యలపై ఆరా

మార్కాపురం, గిద్దలూరు పట్టణం, కొనకనమిట్ల, న్యూస్‌టుడే: మార్కాపురం మండలంలోని తిప్పాయపాలెం గ్రామంలో శుక్రవారం కేంద్రం వ్యవసాయ బృందం పర్యటించింది. గ్రామంలో సాగు చేస్తున్న మిరప, పత్తి పంటలను పరిశీలించారు. వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం పురుగు, తెగుళ్ల నివారణకు సంబంధించి ఎన్‌పీ ఎస్ఎస్ అనే యాప్ రూపొందించిందని దాని ద్వారా రైతులు పంటల సాగు వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు సంయుక్త, మేఘన, మార్కాపురం ఉద్యానవన శాఖ అధికారి రమేష్, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



తిప్పాయపాలెంలో మిరప పంటను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు, ఉద్యానశాఖ అధికారులు

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 535 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.84/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 123, రిటైల్ లైవ్ - 145, చికెన్ విత్ స్కిన్ - 210, చికెన్ స్కిన్‌లెస్- 239

కుష్ఠుపై అపోహలు తొలగించాలి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: కుష్ఠు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సురేష్‌కుమార్ వైద్యాధికారులను కోరారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఆశా కార్యకర్తల సహాయంలో గృహ సందర్శన ద్వారా ప్రాథమిక దశలో కుష్ఠు లక్షణాలు గుర్తించి తగిన చికిత్స అందించాలన్నారు. దానివల్ల అంగవైకల్యం రాకుండా అరికట్టవచ్చన్నారు. ప్రజల్లో దీనిపై ఉన్న అపోహలను తొలగించాలన్నారు. టీబీ నివారణలో వచ్చిన ఆధునిక వైద్యం గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి నెలా జరిగే ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా క్షయ వ్యాధి కేసులను గుర్తించాలన్నారు. రెండు వారాలు పాటు దగ్గుతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేయించాలని సూచించారు. సమావేశంలో డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ రజిత మానస, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్రీయత వైపు నడిపించడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న జేవీవీ రాష్ట్ర సభ్యులు సుబ్రమణ్యం.

పొదిలి, న్యూస్‌టుడే: ప్రజలను చైతన్యపరిచి శాస్త్రీయ దృక్పథం వైపు నడిపించడమే తమ లక్ష్యమని జేవీవీ రాష్ట్ర కార్యదర్శి సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం పొదిలిలోని ప్రజాసంఘాల కార్యాలయంలో పొదిలి డివిజన్ జేవీవీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జేవీవీ సుమారు 30 ఏళ్లుగా ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలను పారదోలేందుకు కృషి చేస్తోందన్నారు. విద్యార్థులను చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథం వైపు ఆలోచించేలా చెకుముకి సైన్సు సంబరాలు నిర్వహిస్తోందన్నారు. దీని బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై సభ్యులతో చర్చించారు. అనంతరం ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు అందుకున్న అల్లినగరం పాఠశాల హెచ్‌ఎం దాసరి గురుస్వామిని, పొదిలి జేవీవీ నాయకులు కృష్ణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు దేవప్రసాద్, గోనె శ్రీనివాసులు, ఐజక్, చౌదరి, కొండయ్య, మూసాజానీ, కరీముల్లాబేగ్, యల్లమందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకునేందుకు వెళ్తూ.. మృత్యు ఒడికి..

కందుకూరు పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే: కంటికి రెప్పలా చూసుకునే తల్లిదండ్రులు, గారాబం చేసే అక్కలు.. బుజ్జిబుజ్జి మాటలు, ముద్దులొలికే చేష్టలతో ఇళ్లంతా తిరుగుతూ.. సంతోషాలు నింపిన ఆ చిన్నారిని చూసి విధికి అసూయ కలిగిందేమో ట్రాక్టర్ రూపంలో మృత్యువులా చేరి కబళించింది. ఈ విషాదకర ఘటన శుక్రవారం వేకువజామున కందుకూరు పట్టణ పరిధిలో చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై ఎడ్వర్డ్ తెలిపిన వివరాల మేరకు ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం ముప్పాళ్ల గ్రామానికి చెందిన గుడిపల్లి హజరత్తయ్య. . కుటుంబసభ్యులతో కలిసి మొక్కు తీర్చుకునేందుకు ఏఎస్‌పేట దర్గాకు ఆటోలో బయల్దేరారు. కందుకూరు సమీపంలోని ప్రశాంతినగర్ దగ్గరకు వచ్చే సరికి ఎదురుగా వస్తున్న పొగాకు చెక్కుల ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో నుజ్జునుజ్జుకాగా ముందు కూర్చొని ఉన్న హమీద్(5)తల తెగిపడింది. తండ్రి హజరత్తయ్య, తల్లి జ్యోతి, నానమ్మ మనెమ్మ, ఇద్దరు అక్కలు, బంధువు కస్తూరి, డ్రైవర్ రాజులకు తీవ్రగాయాలయ్యాయి. హజరత్తయ్య, జ్యోతిలను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. బాలుడి మృతదేహానికి స్థానిక ప్రాంతీయాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. తన తమ్ముడికి ఏమి జరిగిందో తెలియక అక్కలు విలపిస్తున్నారు. మృతదేహాన్ని చూసిన బంధువులు మొక్కు తీర్చుకునేందుకు వెళుతున్నానని చెప్పి తిరిగిరాని లోకాలకు వెళ్లావా హమిద్ అంటూ శోకసంద్రంలోమునిగారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన ఆటో

బార్లీ బియ్యం లోడు లారీ బోల్తా

మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో వెల్లంపల్లి వంతెనపై బార్లీ బియ్యం లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడిన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. హైవే పోలీసుల కథనం ప్రకారం..ద్రాక్ష సారా పరిశ్రమలో వినియోగించే బార్లీ బియ్యం లోడుతో హర్యానా నుంచి చెన్నై వెళుతున్న లారీ (ఆర్‌జె 11జిసి 5886) మద్దిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెల్లంపల్లి వంతెన సమీపంలో అదుపుతప్పి విభాగినిని ఢీకొని, ఆపై పక్కనుంచి వెళుతున్న ఆటోను ఢీకొని బోల్తా పడింది. దీంతో బియ్యం బస్తాలు చెల్లాచెదురుగా రోడ్డుపై పడిపోయాయి. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణాపాయం జరగకపోయే సరికి వాహనాలలో ఉన్నవారు ఊపిరి పీల్చుకున్నారు. లారీ చోదకుడు నిద్రమత్తులోకి జారుకోవడంతో ప్రమాదం సంభవించిందని పోలీసులు చెబుతున్నారు. హైవే పోలీసులు ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకున్నారు. మద్దిపాడు ఎస్సై శివరామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



వెల్లంపల్లి వంతెనపై లారీ బోల్తా పడిన దృశ్యం

ఈతకెళ్లి యువకుడి మృతి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కొప్పోలు మంచినీటి చెరువులో ఈతకు వెళ్లిన ఓ యువకుడి మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం.. కొప్పోలు చెరువులో శుక్రవారం సాయంత్రం ఈత నిమిత్తం నలుగురు యువకులు దిగారు. కొంత సేపు తర్వాత ఫంకజ్ సాదా (30) చెరువులోని ఓ ఊబిలో కూరుకుపోయారు. అతని ఆచూకీ కోసం సహచరులు కొంతసేపు గాలించగా మృతదేహం దొరికింది. సమాచారం తెలుసుకున్న తాలుకా పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అప్పటికే మృతదేహాన్ని ఆ యువకులు తీసుకెళ్లారు. మృతుడు రాజస్థాన్ వాసికాగా, స్థానికంగా పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు సమాచారం.

చరవాణి సిమ్ హ్యాక్ చేసి.. రూ. 5.22 లక్షలు కాజేసి..

కంభం, న్యూస్‌టుడే : చరవాణి నంబర్ హ్యాక్ చేసి ఖాతాలోని నగదు కాజేసిన సంఘటన కంభం స్టేట్‌బ్యాంకులో జరిగింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి కథనం మేరకు.. మండలంలోని రావిపాడుకు చెందిన నాగరాజు గ్రామంలో ఎరువుల వ్యాపారం చేసుకుంటున్నారు. బ్యాంకులోని తన ఖాతాలో ఉన్న రూ. 5.23 లక్షల నగదును గత నెల 26 రాత్రి నుంచి 27 తెల్లవారు జాములోగా కాజేశారు. ఖాతాలో చూసుకున్న బాధితుడు నగదు పోయిందని గమనించి వెంటనే బ్యాంకుకు వచ్చి ఫిర్యాదు చేశాడు. ఐఎంపీఎస్ ద్వారా తస్కరించిన రూ. 2.10 లక్షలను అదే రోజు తిరిగి వచ్చేలా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకున్నారు. నెఫ్ట్ ద్వారా పోయిన రూ. 3.13 లక్షలు తిరిగి రాలేదు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఖాతాలోని డబ్బు కాజేసినట్లు గుర్తించారు. బాధితుడు సైబర్ క్రైంకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేశారు. ఈ విషయంపై మేనేజర్ మాలకొండారెడ్డిని వివరణ కోరగా నిందితుడు బాధితుడి సిమ్ హ్యాక్ చేశాడని, దాని కొచ్చే ఓటీపీలను నిందితుడికి వచ్చేలా చేసుకొని ఖాతాలోని నగదు కాజేసినట్లు తెలిపారు. నెఫ్ట్ ద్వారా వెళ్లిన డబ్బు 90 రోజుల్లో తిరిగి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. సైబర్ నేరాలపై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని మేనేజర్ సూచించారు.



బాధితుడు నాగరాజు





స్వయంకృషితో ఎదిగిన అందరివాడు





- దామచర్ల సత్యను వరించిన రాష్ట్ర పోర్ట్ అండ్ హార్బర్ నిర్వహణ (మారిటైం) కమిటి ఛైర్మన్
- పార్టీ అంటే ప్రాణం... చంద్రబాబు అంటే అభిమానం
- ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి... ● కార్యకర్తలకు కొండంత అండ

కొండపి నియోజకవర్గంలోనే కాదు యావత్ జిల్లా అంతటా దామచర్ల పేరు తెలియని వారు ఉండరు.రైతు కుటుంబం నుంచి మంత్రి స్థాయి వరకు ఎదిగినా ఎగరని విస్తరిలా ప్రజల మాటకు విలువిచ్చి నియోజకవర్గంలో అభివృద్ధే ధ్యేయంగా పని చేసి కొండపి నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు. ఆయన గుర్తింపుతో అతిచిన్న వయస్సులో రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఏమాత్రం వెనుకడుగు వేయక అనతికాలంలోనే పార్టీ అధినేత దృష్టిలో పడ్డారు. మొదట రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చిన పార్టీ హైకమాండ్, అనంతరం ఉత్తరాంధ్రలోని ఐదు పార్లమెంట్, 35 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి జోన్-1 పార్టీ కో ఆర్డినేటర్ బాధ్యతలు అందించింది. పార్టీ అంటే ప్రాణం, పార్టీ అధినేత అంటే చెప్పలేని గౌరవం, లోకేశ్ అంటే నమ్మకం. వీటన్నింటికీ మించి ఏనాడు పదవులు ఆశించకుండా కుటుంబ వ్యాపారాలను పక్కనపెట్టి క్రమ శిక్షణతో పార్టీలో మెలిగారు.ఆ ఫలితమే నేడు పార్టీలో గౌరవం, ఉన్నతి స్థాయికి తీసుకువెళ్లాయి.


టంగుటూరు మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న దామచర్ల సత్య

యువగళం, మహానాడు విజయవంతంలో కీలకపాత్ర

రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా యువనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర పర్యవేక్షణ కమిటీలో కీలక నేతగా వ్యవహరించిన దామచర్ల సత్య కొండపి నియోజకవర్గంలో మరింత కీలకంగా పని చేశారు.కుప్పం నుంచి ప్రారంభమైన లోకేశ్ యాత్ర కొండపి సెగ్మెంట్‌కు వచ్చే నాటికి జరిగిన సభల్లో రాష్ట్రంలోనే పెద్దదిగా కొండపి నియోజకవర్గ సభ జరిగిందన్న ప్రశంసలు పార్టీ ముఖ్యనేతల నుంచి అందాయి.నియోజకవర్గానికి ఒక మూలన ఉండే అగ్రహారంలో సభ పెట్టినా ఇసుకేస్తే రాలనంత జనం హాజరుకావడం సత్య కృషికి నిదర్శనం. దీనికి ముందు తీవ్ర అనుకూల పరిస్థితితుల మధ్య ఒంగోలులో జరిగిన మహానాడు విజయవంతంలోనూ సత్య కీలకంగా పని చేశారు.కొండపి నియోజకవర్గం నుంచి భారీ జనసమీకరణే కాక ఒంగోలులో మహానాడు ఏర్పాట్లు, ముఖ్యనేతలు, మీడియా ఇతర వర్గాల వారికి ఆతిథ్యం కల్పించడంలో శక్తికి మించి పని చేశారు.తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు మహానాడు విజయవంతానికి కృషి చేసిన దామచర్ల సత్యను సభపైనే కొనియాడుతూ ప్రసంగించారు.


యువగళం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన దామచర్ల సత్య, మంత్రి స్వామి చేతులను పట్టుకున్న నారా లోకేశ్


రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య


ప్రధాని మోడీకి అభివాదం చేస్తున్న దామచర్ల సత్య

అభివృద్ధి వైపు అడుగులేసి


కొండపి మండల అభివృద్ధిలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య తనదైన ముద్ర వేశారు. నాటి తెదేపా ప్రభుత్వ హయాంలో భారీగా నిధులు తెచ్చారు.అనేక గ్రామాలకు తారురోడ్ల నిర్మాణంతోపాటు, తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారు.ప్రధానంగా కొండపి, టంగుటూరు, జరుగుమల్లి, కామేపల్లి రింగు రోడ్డు అభివృద్ధికి, మండలంలోని గ్రామాలకు వెళ్లే మెటల్‌రోడ్లను తారురోడ్లుగా మార్చే కార్యక్రమంలో ప్రత్యేక శ్రద్ధ చూపించారు.2014-19 మధ్య కాలంలో రింగురోడ్డును రూ.50 కోట్లతో అభివృద్ధి చేయించారు.కొండపి మండలం పెట్లూరు నుంచి గుర్రప్పడియ వరకు దాదాపు 6 కి.మీ రోడ్డును రూ.1.50 కోట్లతో తారురోడ్డుగా మార్చారు.టంగుటూరు-పొదిలి ఆర్ అండ్ బి రోడ్డు, కోయవారిపాలెం గ్రామం వెళ్లే రోడ్డు నుంచి జాళ్లపాలెం వరకు పది కి.మీ వరకు ఐదున్నర కోట్లతో తారు రోడ్డుగా మార్చారు.వెన్నూరు నుంచి కట్టుబడిపాలెం వరకు రూ.1.75 కోట్లతో 7 కి.మీ తారురోడ్డుగా అభివృద్ధి చేశారు.జరుగుమల్లి - కొండపి మండలాల్లోని దాదాపు 20కి పైగా గ్రామాల ప్రజలు అటు నెల్లూరు జిల్లా కందుకూరుకు, ఇటు ఒంగోలుకు వెళ్లేందుకు దగ్గరి మార్గం ఏర్పడింది. ప్రయాణ భారంతోపాటు సమయం తగ్గింది.కొండపి మండలంలోని ప్రధాన గ్రామాలు ఇలవర, కొండపి, గోగినేనివారిపాలెం, పెరిదేపి, ముప్పవరం, నెన్నూరుపాడు, వెన్నూరు, చిన్నవెంకన్నపాలెం, చోడవరం గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణంలో ఎమ్మెల్యే స్వామితో పాటు సత్య కీలకపాత్ర పోషించారు.

సత్యా, స్వామి ఇద్దరి సమన్వయం అద్వితీయం

కొండపి నియోజకవర్గంలో అభివృద్ధి, పార్టీ పటిష్టత వంటి ఇతర వ్యవహారాలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య ఇద్దరూ ఎంతో సమన్వయంతో కలిసికట్టుగా ముందుకు నడిపిస్తున్నారు.వారి ఇద్దరి పనితీరు, వద్దికను చూసిన సొంత పార్టీ నేతలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు సమన్వయం అద్వితీయమని అనుకోవాల్సిందే. ఇరువురు మధ్య కుటుంబ సభ్యుల అనుబంధం ఉంటుంది. సంయుక్తంగా కార్యాచరణను రూపొందించుకొని పార్టీ కార్యక్రమాలను, ప్రతిపక్ష వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు.ఇందులో సత్య పాత్ర కీలకమైంది.ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే స్వామి నాలుగో దఫా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందడమే కాక మంత్రి పదవి దక్కేందుకు పూర్తి సహకారాలు అందించారు.

ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలన్న చందంగా..

సత్య రాజకీయ వ్యవహార శైలిని గుర్తించిన తెదేపా అధినాయకత్వం ఆయనకు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పదవినిచ్చి గౌరవిచ్చింది. ఆ బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీలోని జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులతోనూ కలిసి మెలిసి ముందుకుసాగడంతో ఆయన సఫలీకృతులయ్యారు.జిల్లాలో ఉన్న సీనియర్ నాయకులందరికీ తలలో నాలుకలా మారి చిన్నవాడైనప్పటికీ అందరినీ సమన్వయంతోయుందుకు తీసుకువెళ్లే విషయంతో తన వంతు పాత్ర పోషిస్తున్నాడు.ఎదిగేకొద్దీ ఒదిగి ఉండాలన్న చందంగా ఒంగోలులో మహానాడు నిర్వహణలో తన వంతు పాత్ర పోషించారు.వివిధ జిల్లాల సీనియర్ నాయకులకు సుపరిచితులయ్యారు.ముఖ్యంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ నమ్మకాన్ని పొందగలిగారు.ఆ సమయంలోనే తెదేపా రాష్ట్రంలో ఐదు పార్లమెంట్ స్థానాలు 35 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కోఆర్డినేటర్ల వ్యవస్థను అమల్లోకి తెచ్చింది.అలా రాష్ట్రంలోని అన్నీ లోక్‌సభ స్థానాలను కలిపి ఆరు జోన్‌లుగా విభజించి కొందరికి బాధ్యతలను అప్పగించింది.అలా రాష్ట్రంలో ఏడు, ఎనిమిది మందిని ఎంపిక చేసుకున్న బృందంలో సత్య ఒకరయ్యారు.వెంటనే చంద్రబాబు, లోకేశ్‌లు సత్యను పిలిపించి ఉత్తరాంధ్ర బాధ్యతలను అప్పగించారు.శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు లోక్‌సభ స్థానాలతోపాటు వాటి పరిధిలోని అసెంబ్లీ స్థానాలను కలిపి ఏర్పాటు చేసిన జోన్‌కు సమన్వయకర్తగా సత్య నియమితులయ్యారు. స్థానికంగా నియోజకవర్గంలో ఉండే ఆర్థిక భారంతోపాటు ఈ కోఆర్డినేటర్ బాధ్యతతో మరింత భ్రారం పడినప్పటికీ వెనుతిరిగి చూడకుండా ఆ ప్రాంతంలోని అన్నీ ప్రాంతాల్లో పర్యటించి పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.తన పరిధిలోని అభ్యర్థు ఎంపికకు పార్టీకి కావాల్సిన సమాచార సేకరణతోపాటు ఇతర అంశాల్లో నిక్కచ్చిగా వ్యవహరించి పార్టీ నేతల గుర్తింపు పొందారు.తద్వారా ఈ రోజు రాష్ట్ర స్థాయిలోని ద్వితీయ శ్రేణి నాయకులతో పాటు చంద్రబాబు, లోకేశ్ నుంచి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దాకా రా... సత్య అని పిలిచి మాట్లాడి సమాచారం తెలుసుకునే స్థాయికి ఎదిగారు.ఇన్ని బాధ్యతలు మోస్తున్నా కొండపి నియోజకవర్గ పార్టీ శ్రేణులు ప్రజలను ఏనాడు విస్మరించలేదు.


వల్లూరమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న దామచర్ల సత్య మరియు స్వామి

మార్కాపురం

• మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

ఆక్రమణల తొలగింపు ప్రారంభం

71 మందికి నోటీసులు జారీ చేసిన అధికారులు


మార్కాపురం చెరువు అలుగులో ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం చెరువుతో పాటు అలుగులోని స్థలాన్ని ఆక్రమించి నివాసాలతో పాటు దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వాటిని అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు. మార్కాపురంలో శుక్రవారం పారిశ్రామికవాడ ప్రాంతంలోని నాలుగు కూడళ్ల రహదారి వద్ద ఉన్న చెరువు అలుగులో సుమారు పది మంది వరకు కాలువను ఆక్రమించి పలకలతో నివాసాలు, దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. రోజు రోజుకు దుకాణాల సంఖ్య పెరిగిపోతుండటంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. చెరువులు అలుగులో ఇంతకు ముందే ఆక్రమణలో ఉన్న వారికి రెవెన్యూ, జలవనరులశాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం సాయంత్రం నుంచి నోటీసులు జారీ చేసిన వారి నివాసాల జేసీబీ యంత్రం ద్వారా కూల్చివేతలు చేపట్టారు. దీంతో ఆక్రమణదారులకు అధికారులకు వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులు మార్కాపురం పట్టణ పోలీసుల సహకారం తీసుకున్నారు. ఇంట్లో నుంచి అన్ని వస్తువులను బయటకు తీసుకున్న తర్వాత రేకుల షెడ్లను కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు చిరంజీవి మాట్లాడుతూ మార్కాపురం చెరువుతో పాటు అలుగులో ప్రస్తుతం నాలుగు బృందాల సర్వేయర్లు చెరువును సర్వే చేస్తున్నారన్నారు. చెరువులోకి వచ్చిన నివాసాల వారికి, అలుగులో ఉన్న వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మొత్తం 71 మంది ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దారు శ్రీనివాస్, వీర్వోలు, పోలీసులు పాల్గొన్నారు.

పొదిలి, న్యూస్‌టుడే : పొదిలి నగర పంచాయతీలో రోడ్డుపక్కన ఆక్రమణలను తొలగింపుతో ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఉపాధి భద్రత కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఎం.రమేష్ కోరారు. నాలుగు రోజులుగా పొదిలిలో సైడుకాలువలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి రోడ్డు మార్జిన్ల ఆక్రమణల తొలగింపు పనులు జరుగుతున్నాయన్నారు. రోడ్డు మార్జిన్లలో ఆక్రమణలను తొలగించి యంత్రంతో సైడు కాలువలు తీయడం ద్వారా దారి వసతి కల్పించకపోవడంతో వేల రూపాయలు అద్దెలు చెల్లించి దుకాణాలు నడుపుకుంటున్న వ్యాపారులు మూతవేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపించకపోతే బాధితులతో కలిసి ఆందోళన చేస్తామన్నారు.

శిరస్త్రాణం తప్పనిసరి

బేస్తవారపేట, పెద్దారవీడు : ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం తప్పక ధరించాలని కంభం సీఐ మల్లీఖార్జున్ పేర్కొన్నారు. శుక్రవారం బేస్తవారపేటలోని గీతా మందిరం సమీపంలో అమరావతి-అనంతపురం జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు అపరాధ రుసుం విధించారు. కార్యక్రమంలో ఎస్సై రవీంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. ❖ పెద్దారవీడు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని పెద్దారవీడు ఎస్సై అనిల్‌కుమార్ సూచించారు. శుక్రవారం దేవరాజుగట్టు సమీపంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

నెరవేరని దశాబ్దాల కల

❖ షాదీఖానాకు నోచుకోని ముస్లింలు ❖ హడావుడిగా ప్రారంభించి వదిలేసిన గత ప్రభుత్వం


నిలిచిపోయిన షాదీఖానా నిర్మాణ పనులు

మార్కాపురం, న్యూస్‌టుడే :

మార్కాపురం పట్టణంలోని ముస్లింల దశాబ్దాల కల షాదీఖానా. అది కలగానే మిగిలిపోయింది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు అప్పటి మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆతరువాత మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిలతో పాటు అప్పటి మున్సిపల్ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు శంకుస్థాపనలు చేశారు. షాదీఖానా ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా నిర్మాణం మాత్రం పూర్తి కాలేదు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం హడావుడిగా నిర్మాణపనులు ప్రారంభించడం.. ఆ తరువాత నిలిచి పోవడం షరా మామూలుగా మారింది. దశాబ్దాల ముస్లింల ఆకాంక్ష మాత్రం పూర్తి కాలేదు.

ఇద్దరు సీఎంలు శంకుస్థాపన చేసినా..

మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి మార్కాపురం పర్యటనకు వచ్చినప్పుడు దీని కోసం రూ.2 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నిధుల విడుదలలో జాప్యం జరిగినా రూ.కోటి నిధులు విడుదల చేయడంతో నిర్మాణ పనులు ప్రారంభించినా ఒక అంతస్తు వరకు సాగి మధ్యలో ఆగిపోయింది. అసెంబ్లీ ఎన్నిక ముందు మరో కోటి రూపాయలు నిధులు మంజూరు చేయడంతో మళ్లీ హడావుడిగా పనులు ప్రారంభించారు. రెండో అంతస్తు నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేశారు. ఎన్నికల కోడ్‌లో అమలులోకి వచ్చినా నిర్మాణం కొనసాగించడంతో వైకాపా నాయకులపై ఎన్నికల అధికారులు కేసు నమోదు చేశారు. దీంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రస్తుతం ఎక్కడ పనులు అన్ని పూర్తి స్థాయిలో ఆగిపోయి అసంపూర్తిగా ఉన్నాయి. ప్రతి సారి రాజకీయ పార్టీలకు ముస్లింల ఓట్ల కోసం మాత్రమే షాదీఖానాను నిర్మాణం చేస్తామని చెప్పడంతో ఎన్నికల తర్వాత పట్టించుకోవడం షరామాములే అన్నట్లుగా మారిపోతుంది. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అయినా ముస్లింల షాదీఖానాకు నిధులు మంజూరు చేయించి పూర్తి చేయాలని కోరుతున్నారు.

నిధులు వెనక్కి వెళ్లాయి...

ఆర్థిక సంవత్సరం ముగియడంతో నిధులు వెనక్కి వెళ్లాయి. ప్రస్తుతం ఒక్క రూపాయి నిధులు లేవు. గుత్తేదారుడికి రూ.70 లక్షల వరకు చెల్లించాల్సి ఉంది. మిగిలిన పనికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపాం.
– సుబానీ, డీఈ.

బాధ్యతల స్వీకరణ

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి డిప్యూటీ తహసీల్దార్‌గా షేక్ షాజిదా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె కొనకనమిట్ల మండలంలో డీటీగా పనిచేస్తూ బదిలీపై పొదిలి వచ్చారు. డీటీగా బాధ్యతలు స్వీకరించిన షాజిదాను కార్యాలయం సిబ్బంది, వీఆర్వోలు అభినందించారు. ❖ పొదిలి పంచాయతీ రాజ్ ఏఈఈగా వై.రామకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సీయస్ పురం నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఏఈఈ మస్తాన్‌వలి పామూరు మండలానికి బదిలీపై వెళ్లారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

గిద్దలూరు పట్టణం : గిద్దలూరు నగర పంచాయతీలోని వివేకానంద డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు శుక్రవారం సంజీవని వృద్ధాశ్రమంలో అన్నదానం చేపట్టారు. ఈనెల 6వ తేదీన 1983-88 పూర్వ విద్యార్థులు వితా సుబ్బరత్నం కల్యాణ మండపం నందు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్వవిద్యార్థి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆర్టీసీ బలోపేతానికి చర్యలు


మార్కాపురంలో ఇంద్ర బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, అధికారులు

మార్కాపురం, న్యూస్‌టుడే: ఆర్టీసీని బలోపేతం చేయడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని.. ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా ప్రారంభిస్తున్న బస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో మార్కాపురం డిపోకు కేటాయించిన రెండు నూతన ఇంద్ర బస్సులను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజరు ఏ.ఎస్.నరసింహులు, సహాయ మేనేజరు కామేశ్వరి, తెదేపా నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, వెంకటరెడ్డి, తాళ్లపల్లి సత్యనారాయణ, కాశిరెడ్డి, రాంబాబు, ఆర్టీసీ ఎంప్లాయిస్, మజ్దూరు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం


మార్కాపురంలోని కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించిన నాయకులు, కార్యకర్తలు, స్థానికులు

మార్కాపురం, న్యూస్‌టుడే: ఆత్మగౌరవం, ప్రజాస్వామ్యంతో పాటు దళితులను కాపాడుకునేందుకు కేవీపీఎస్ ఏర్పడిందని జిల్లా అధ్యక్షుడు జవ్వాజి రాజు పేర్కొన్నారు. శుక్రవారం కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మార్కాపురం పట్టణంలోని సుందరయ్య, బాపూజీ, భగత్‌సింగ్ కాలనీల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో కేవీపీఎస్ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల పూర్తి అయినా ఇంకా దళితులు, పేద బడుగు బలహీన వర్గాలు నివసించే ప్రాంతాల్లో శ్మశానాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు గురవయ్య, జమ్ముల నాగరాజు, కాశయ్య, జవ్వాజి విజయ్, కె.బాలగురవయ్య, గంగయ్య, సీఐటీయూ నాయకులు డి.కె.ఎం.రఫి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు గుమ్మా బాలనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీ హోల్డ్ భూముల పునఃపరిశీలన

గిద్దలూరు పట్టణం, కొమరోలు గ్రామీణం: గత వైకాపా ప్రభుత్వంలో అసైన్‌మెంట్, చుక్కల భూములను అడ్డగోలుగా ఫ్రీ హోల్డ్ చేసి వైకాపా నాయకులకు లబ్ధి చేకూర్చారు. వీటిలో అసలైన లబ్ధిదారులు ఉన్నారా, లేక కొనుగోలు చేసిన వ్యక్తులకు చేశారా అన్న కోణంలో విచారణ చేపట్టాలని తెదేపా ప్రభుత్వం ఆదేశించడంతో గిద్దలూరు నియోజకవర్గంలో ఫ్రీ హోల్డ్ భూముల పునఃపరిశీలన మొదలైంది. ❖ గిద్దలూరు మండలంలో సుమారు 4,400 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారు. ముందుగా ఇప్పటికే తహసీల్దారు కార్యాలయం అధికారులు ఫ్రీ హోల్డ్ చేసి రిజిస్ట్రేషన్లు జరిగిన భూములను పరిశీలన చేశారు. గిద్దలూరు మండలంలో ఫ్రీ హోల్డ్ చేసిన 44.65 ఎకరాలను రిజిస్ట్రేషన్ జరిగినట్లు గుర్తించి, ఆయా భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదించారు. చట్రెడ్డిపల్లె రెవెన్యూ పరిధిలో, గడికోట రెవెన్యూ పరిధిలోని అసైన్‌మెంట్ భూములు కొనుగోలు చేసిన వారికి ఫ్రీ హోల్డ్ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ❖ కొమరోలు మండలంలోని 1168 ఎకరాల అసైన్‌మెంటు భూముల్లో 2003కు ముందు భూములు పొందిన రైతులు భూ యాజమాన్య హక్కులు చేయడం కోసం ప్రత్యేక బృందాలతో రీ సర్వే చేపట్టారు. ఇప్పటి వరకు బాదినేనిపల్లె, తాటిచెర్ల రెవెన్యూ గ్రామాల పరిధిలోని ముగ్గురు రైతులకు భూ యాజమాన్య హక్కులు అందించారు. ❖ రాచర్ల మండలంలో 23.93 ఎకరాలకు సంబంధించి 11 రిజిస్ట్రేషన్లు జరిగినట్లు గుర్తించారు. అయితే రాచర్ల మండలం రాచర్లకు చెందిన గంజికుంట్ల వెంకటసుబ్బమ్మకు సర్వే నంబరు 965/3సిలో ప్రభుత్వం 3.80 ఎకరాలు అసైన్‌మెంట్ భూమి అందించింది. ఈ భూమిని గిద్దలూరు నగర పంచాయతీ వైకాపా కౌన్సిలర్ ముద్దర్ల లక్ష్మీదేవి ఒప్పందం ద్వారా కొనుగోలు చేయగా అక్కడి రెవెన్యూ అధికారులు ముద్దర్ల లక్ష్మీదేవి పేరుతో ఫ్రీ హోల్డ్ చేశారు. రాచర్లకు చెందిన బత్తుల చెన్నమ్మకు సర్వే నంబరు 965/3ఏలో ప్రభుత్వం అందజేసిన 4.92 ఎకరాల భూమిని గిద్దలూరుకు చెందిన వైకాపా నాయకుడు ముద్దర్ల శ్రీనివాసులు కొనుగోలు చేశారు. అయినప్పటికీ రాచర్ల రెవెన్యూ అధికారులు రికార్డుల పరిశీలన పక్కన పెట్టి ముద్దర్ల శ్రీనివాసులు పేరుతో ఫ్రీ హోల్డ్ చేశారు. ఇదే అదనుగా సదరు వైకాపా నాయకుడు జులై నెల 12వ తేదీన 'భూమిని తన భార్య ముద్దర్ల లక్ష్మీదేవికి డాక్యుమెంట్ నంబరు 5311/2024తో గిఫ్ట్ కింద రిజిస్ట్రేషన్ చేయించడం గమనార్హం. ఇలాంటి వాటిని రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని పలువురు కోరుతున్నారు.

శిథిలం.. కూలేందుకు సిద్ధం


మల్లవరంలో శిథిలావస్థకు చేరిన తాగునీటి నీటిట్యాంకు

పొదిలి గ్రామీణం, న్యూస్‌టుడే : నలభై సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన తాగు నీటి పథకం శిథిలావస్థకు చేరడంతో మూడు గ్రామాల ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని మల్లవరం గ్రామంలోని సాగర్ నీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. దర్శి నుంచి వచ్చే నీటిని శుద్ధి చేయకుండా స్థానికులు తాగడం వల్ల అనారోగ్యం పాలవుతున్నారు. ఈ పథకం నుంచి మల్లవరం గ్రామంతో పాటు, జువ్వలేరు, కొష్టాపల్లి గ్రామాలకు నీటిని శుద్ధి చేసి సరఫరా చేయాల్సి ఉంది. ఈ పథకం పనిచేయకపోవడంతో ఆయా గ్రామాల్లో సుమారు 1600 మంది ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఈ ట్యాంను తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పొదిలి ఎస్‌జీవో కిరణ్‌కుమార్ బదిలీ

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి పొగాకు వేలం కేంద్రంలో సీనియర్‌గ్రేడింగ్ అధికారి కిరణ్‌కుమార్ బదిలీ అయ్యారు. ఈయన్ను కందుకూరు-1 వేలం కేంద్రం నిర్వహణాధికారిగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. సుమారు అయిదేళ్లుగా పొదిలిలో రైతులతో మమేకమై ఈ ప్రాంతంలోని పొగాకు రైతులకు సేవలందించారు.

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే:

సమస్య : పట్టణంలోని విద్యుత్తు కార్యాలయం వెనుక వీధిలో పదిరోజుల కొకసారి తాగునీటిని విడుదల చేసున్నారు. నీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సమస్యను పరిష్కరించండి.
– ఎస్‌కె. సాధిక్, పట్టణవాసి

సమాధానం : ఇప్పటి దాకా ఈ విషయం మా దృష్టికి రాలేదు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం.
– ఎం.ఆదినారాయణ, మున్సిపల్ ఏఈ, మార్కాపురం

పొదిలి గ్రామీణం, న్యూస్‌టుడే

సమస్య : తాలూకాఫీసు వీధిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వద్ద గత పదిరోజులుగా చెత్త పేరుకుపోయి దుర్వాసన వ్యధజల్లుతోంది. అధికారులు స్పందించి చెత్తను తొలగించండి.
– రంగస్వామి, తాలూకాఫీసు వీధి

సమాధానం : సిబ్బందిని పంపి చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.
– మారుతీరావు, పారిశుద్ధ్య పర్యవేక్షకులు పొదిలి

పిడుగుపాటుకు ఎద్దు మృతి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దబొమ్మలాపురం పొలాల్లో పిడుగు పడి ఎద్దు మృతి చెందింది. దాని పక్కనే ఉన్న వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. ఆ గ్రామానికి చెందిన గాలి నారాయణరెడ్డి ఎద్దు పొలంలో మేస్తుండగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఎద్దుపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. అక్కడే ఉన్న రాంనాయుడుకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని కర్నూలు వైద్యశాలకు తరలించారు.


యర్రగొండపాలెంలో.. బాలత్రిపుర సుందరిగా..


మార్కాపురం పట్టణం: బ్రహ్మచారిణీ రూపంలో జగదాంబ అమ్మవారు


కంభం : అన్నపూర్ణాదేవిగా వాసవీమాత


రాచర్ల : గాయత్రిదేవిగా అమ్మవారు


పొదిలి : వెండిచీరతో అంకాళపరమేశ్వరి

ధనలక్ష్మిగా వాసవీ మాత


గిద్దలూరులో రూ.1.24కోట్ల కరెన్సీ నోట్లతో అలంకరణలో వాసవీమాత


త్రిపురాంతకంలో హంస వాహనంపై బ్రహ్మచారిణిగా ఊరేగుతున్న అమ్మవారు

దసరా సందర్భంగా పొదిలిలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారు కౌమారదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మూలవిరాట్‌ను వెండిచీరతో అలంకరించారు. మహిళలు లలితా ❖ బేస్తవారపేటలోని శ్రీ వాసవీకన్యకా పరమేశ్వరీదేవి శ్రీ భువనేశ్వరీదేవిగా, చౌడేశ్వరీదేవి అమ్మవారు శ్రీ గాయత్రీదేవిగా, సోమవారపేటలోని శ్రీ చౌడేశ్వరీదేవి శ్రీ గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ❖ కొమరోలులోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవీ ఆలయంలో అమ్మవారు రాజ రాజేశ్వరీ దేవీ అలంకరణలో..కనిపించారు. మార్కాపురం పట్టణంలోని ప్రముఖ చెన్నకేశవస్వామి ఆలయంలోని రాజ్యలక్ష్మీ అమ్మవారు ఆదిలక్ష్మీగా, శివాలయంలోని జగదాంబ అమ్మవారు బ్రహ్మచారిణి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ❖ కంభం పట్టణంలోని కోటా సత్యమాంబదేవి అంబా భవానీదేవిగా, రావిపాడులోని గోగర్భ రామనందస్వామిఆశ్రమంలో, రాచర్లలోని పట్టాభిరామస్వామి ఆలయంలో గాయత్రిదేవిగా కనువిందు చేశారు. ❖ త్రిపురాంతకం బాలాత్రిపురసుందరీదేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి అమ్మ వారు బ్రహ్మచారిణిగా భక్తులకు హంస వాహనంపై దర్శనమిచ్చింది. ❖ గిద్దలూరులోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి మూలవిరాట్, ఉత్సవ విగ్రహాలను రూ.1.24 కోట్ల నగదుతో అలంకరించారు. ❖ యర్రగొండపాలెం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారు బాలత్రిపురసుందరిదేవిగా దర్శనం ఇచ్చారు. – న్యూస్‌టుడే బృందం

శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు వినతి


మంత్రి నారాలోకేశ్‌ను కలసిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు నియోజకవర్గంలో నైపుణ్యతా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పన సృష్టించేలా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేశ్‌ను కలిసి విన్నవించారు. నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గం అభివృద్ధికి చొరవ తీసుకొని నిధులు కేటాయించేలా చూడాలని తెలియజేశారు. అనంతరం తాడేపల్లెలో లీడ్ క్యాప్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పిల్ల మాణిక్యాలరావును కలిసి అభినందనలు తెలియజేశారు.

ఎండు తెగులతో జాగ్రత్త


పెదారికట్ల జొన్న పంట సాగు పరిశీలిస్తున్న దర్శి ఏడీఏ బాలాజీ నాయక్ , ఏవో ప్రసన్న రంగలక్ష్మి

గిద్దలూరు పట్టణం, కొనకనమిట్ల : గిద్దలూరు మండలంలో రైతులు సాగుచేసిన టమెటా పంటను ఎండు తెగులు ఆశించిందని, దాని నివారణకు రైతులు కాపర్ ఆక్సీ క్లోరైడ్, సిలీంధ్ర నాశిని వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని ఉద్యానశాఖ అధికారిణి విష్ణుప్రియ సూచించారు. ఆమె శుక్రవారం ముండ్లపాడు గ్రామంలో రైతులు సాగుచేసిన టమోటా పంటను ఉద్యానశాఖ అధికారిణి విష్ణుప్రియ పరిశీలించారు. తెగుళ్ల నివాణకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. ❖ కొనకనమిట్ల మండలంలోని సాగుతున్న పంట నమోదు ప్రక్రియను దర్శి ఏడీఏ బాలాజీ నాయక్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పెదారికట్ల, వాగుమడుగు గ్రామాల్లో సాగవుతున్న వివిధ పంటలను శుక్రవారం ఆయన ఏవో ప్రసన్నతో కలిసి పరిశీలించారు.

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు ఎప్పుడో...!

❖ ప్రమాదాలతో నష్టపోతున్న బాధితులు


కాలిపోతున్న దుకాణం (పాత చిత్రం)

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు ఎండమావిగా మారింది. పొదిలిలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు పెద్ద ఎత్తున ఆస్తి నష్టపోవాల్సి వస్తుంది. జిల్లాకు నడికూడలిగా ఉన్న పొదిలిలో అగ్నిమాపక కేంద్రం ఎంతైనా అవసరం. పొదిలి నగర పంచాయతీ స్థాయికి చేరింది. పట్టణంలో సుమారు వందకు పైగా వాణిజ్య, వ్యాపార సముదాయాలు ఉన్నాయి. పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల్లో సుమారు రెండు వేలకు పైగా పొగాకు బ్యారన్లు ఉన్నాయి. పొగాకు కాల్చేటప్పుడు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి ఏడాది కనీసం 30 నుంచి 40 బ్యారన్లు కాలిపోతుంటాయి. ఈ ఏడాది వేసవిలో పొదిలిలో అడ్డరోడ్డు వద్ద వరిగడ్డివాముకు మంటలు అంటుకున్నాయి. సుమారు 40 వేల నష్టం జరిగింది. పొదిలి ఆర్టీసీ బస్టాండ్ ముందు ఓ రిజర్వేషన్ కేంద్రానికి మంటలు వ్యాపించి సుమారు మూడు లక్షల మేర నష్టం వాటిల్లింది. దర్శి, కనిగిరి నుంచి అగ్నిమాపక వాహనం వచ్చే సరికే జరగరాని నష్టం జరుగుతోంది.. పొదిలిలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది. పట్టణంలో షార్ట్ సర్క్యూట్‌లు, గ్రామీణ ప్రాంతాల్లో వరిగడ్డివాములు ప్రమాదవశాత్తు కాలిపోతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. పొదిలిలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తే మూడు మండలాల్లో 20 కిలోమీటర్ల మేర విస్తీర్ణం లోపల, 15 నిమిషాల్లో సంఘటన స్థలానికి చేరుకునే అవకాశం ఉంది. దీంతో ఆస్తి నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. మూడేళ్ల క్రితం నగర పంచాయతీలోని కంభాలపాడు వద్ద అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. ఇటీవల మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చొరవతో మరోసారి అధికారులు ఆ స్థలాన్ని పరిశీలించారు. నిధులు మంజూరైనందున అధికారులు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.





ప్రతి ₹500ల షాపింగ్ తో లక్కీ డ్రా కూపన్

కూపన్ ఒకటి ఛాన్సులు మూడు

డైలీ డ్రా | వీక్లీ డ్రా | దసరా & దీపావళి బంపర్ డ్రా

గంట గంటకు బహుమతి గెలుచుకునే అవకాశం మీ సొంతం

*colours shown may not match the actual colours, features mentioned and accessories shown may vary by model and also may not be a part of the standard equipment.

శారీస్

- 1 బండారులంక శారీ ₹79*
- 1 పర్సుమ్ సిల్క్ శారీ ₹149*
- 1 బర్ఫీ షిఫాన్ శారీ ₹199*
- 1 కోరల్ సిల్క్ శారీ ₹249*
- 1 డిజైనర్ శారీ ₹299*
- 1 ఫ్యాన్సీ బుట్ట శారీ ₹333*
- 1 మంగళ శారీస్ ₹399*
- 1 సాఫ్ట్ బ్రోకేడ్ శారీ ₹444*
- 1 కేండీ సిల్క్ శారీ ₹449*
- 2 కేరళ కాటన్ శారీస్ ₹499*
- 1 స్వీటీ సిల్క్ శారీ ₹499*
- 1 మల్ మల్ కాటన్ శారీస్ ₹499*
- 1 సిల్క్ బ్రోకేడ్ శారీ ₹499*
- 1 మౌ ఫ్యాన్సీ శారీ ₹555*
- 2 షిఫాన్ బ్రాసో శారీస్ ₹649*
- 2 కరిష్మా శారీ ₹699*
- 2 సవారియ శారీస్ ₹749*
- 2 సనా సిల్క్ శారీస్ ₹799*
- 3 సూరత్ కాంబో శారీస్ ₹799*
- 1 మలబార్ ఫ్యాన్సీ శారీస్ ₹799*
- 2 జారా సిల్క్ శారీ ₹899*
- 2 అరపు కొట్టై శారీ ₹1199*
- 1 ధర్మవరం పట్టు శారీ ₹1199*
- 1 మహాదేవ పట్టు శారీ ₹1499*
- 1 ఐశ్వర్య పట్టు శారీ ₹1799*
- 1 సౌభాగ్య పట్టు శారీ ₹1999*
- 1 మహాలక్ష్మి పట్టు శారీ ₹2199*
- 1 మాంగళ్య పట్టు శారీస్ ₹2399*
- 1 అక్షయ పట్టు శారీ ₹2999*
- 2 ఉప్పాడ శారీస్ ₹2999*

ఉమెన్స్ వేర్


- 1 లేడీస్ కుర్తా ₹99*
- 1 లేడీస్ టీ-షర్ట్ ₹99*
- 1 లేడీస్ లెగ్గింగ్స్ ₹149*
- 1 లేడీస్ ప్రింటెడ్ కుర్తా ₹199*
- 1 ఫ్యాషన్ కుర్తా ₹249*
- 1 లేడీస్ నైటీ ₹299*
- 1 లేడీస్ కుర్తా/కుర్తీ ₹299*
- 1 కాటన్ డ్రెస్ మెటీరియల్ ₹499*
- 1 స్ట్రెయిట్‌కట్ చుడీదార్ ₹599*
- 1 కాటన్ మెటీరియల్ ₹599*
- 1 ఫ్యాన్సీ గాగ్రా 699*
- 1 రెడీమేడ్ చుడీదార్స్ ₹699*
- 1 ఇక్కత్ గాగ్రా ₹799*
- 3 డ్రెస్ మెటీరియల్ కాంబో ₹999*
- 2 లేడీస్ వెస్టర్న్ డ్రెస్ ₹999*

కిడ్స్ వేర్

- 2 గర్ల్స్ లెగ్గింగ్స్ ₹179*
- 2 బాయ్స్/గర్ల్స్ టీ-షర్ట్స్ ₹249*
- 3 గర్ల్స్ హౌసరీ షార్ట్స్ ₹249*
- 3 బాయ్స్ షార్ట్స్ ₹299*
- 2 బాయ్స్ షార్ట్స్ ₹349*
- 3 గర్ల్స్ లోయర్స్ ₹399*
- 3 గర్ల్స్ కాటన్/హౌసరీ ఫ్రాక్స్ ₹599*
- 3 బాయ్స్ క్యాజువల్ షర్ట్స్ ₹549*
- 3 బాయ్స్ ట్రౌజర్స్/జీన్స్ ₹999*
- 3 గర్ల్స్ ఫ్యాన్సీ ఫ్రాక్స్ ₹999*

మెన్స్ వేర్

- 1 మెన్స్ టీ-షర్ట్స్ ₹249*
- 2 మెన్స్ జీన్స్ ₹1299*
- 2 మెన్స్ జీన్స్ ₹1499*
- 1 మెన్స్ క్యాజువల్ షర్ట్స్ ₹299*
- 1 మెన్స్ క్యాజువల్ షర్ట్స్ ₹399*
- 1 మెన్స్ క్యాజువల్ షర్ట్స్ ₹499*
- 2 మెన్స్ ట్రౌజర్స్ ₹1099*



U.S. POLO ASSN. SINCE 1890
On Purchase of ₹7999* Get a Duffle Bag @ ₹499*
On Purchase of ₹10999* Get a Backpack @ ₹699*

KILLER this is us
GET A BACK PACK ₹99 Shop for 5999*
GET ₹2000 OFF BUY 11999*

BLACKBERRYS
On Shopping of ₹7995* Get a Gift Box @ ₹99*
On Shopping of ₹22995* Get a Trolley @ ₹299*

LINEN CLUB
BUY ₹6999* GET ₹1000 OFF*
BUY ₹10999* GET ₹2000 OFF*

ARROW
SHOP FOR ₹6999/- AND GET A DUFFLE BAG @ ₹299
Shop for ₹14999* AND GET A TROLLEY @ ₹499*

*CONDITIONS APPLY

B MILL BEDSHEET



BUY 2 ₹299* | ₹399* | ₹599*

• చీరలు • చుడీదార్స్ • గాగ్రాస్ • ఉమెన్స్ వేర్ • మెన్స్‌వేర్ • కిడ్స్ రెడీమేడ్స్ • ఫుట్ వేర్

కాలేజ్ రోడ్, మార్కాపురం
7799918628


ANDHRA PRADESH MARITIME BOARD
ESTABLISHED IN 2019
గొర్రెపాటి రామయ్య చౌదరి
Ex.AMC - Kondepi
కొండ్రగుంట శ్రీనివాసరావు
Ex.MPP - Ponnalur
తానికొండ వెంకటేశ్వర్లు
Prop: Mahalakshmi Tobaco Tredars
Medaramitla
A.రాధాకృష్ణ
Auditor-HYD
బోయళ్ళ శ్రీనివాసరావు
Archean Granites - VJA
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ గా
ప్రమాణ స్వీకారం చేయుచున్న మా అన్న యంగ్ & డైనమిక్ లీడర్
శ్రీ దామచర్ల సత్య గారికి
హార్దిక శుభాకాంక్షలు
సత్యమేవ జయతే

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి కృషి

సీఎస్‌పురం: విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కనిగిరి విద్యుత్తు శాఖ ఈఈ వీరయ్య తెలిపారు. సీఎస్‌పురం విద్యుత్తు ఉపకేంద్రాన్ని ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. రైతులకు, వినియోగదారులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించాలని సూచించారు. దస్త్రాలను పరిశీలించారు. డీఈ ఉమాకాంత్, ఏఈ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

సూచిక.. తప్పులతడక!



గాడిపర్తివారిపాలేనికి బదులుగా గాడిపత్తివారిపాలెంగా నమోదు



గాడిపాటివారిపాలెంగా బోర్డు



ఆరు కిలోమీటర్లు బదులు తొమ్మిదిగా సూచిస్తూ.

వాహనాల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా గ్రామానికి మార్గం తెలియాలంటే సూచిక బోర్డులే కీలకం. ర.భ.శాఖ పరిధిలో ఉన్న తాళ్లూరు-వెల్లంపల్లి ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన బోర్డుల్లో తప్పులు ప్రయాణికులను తికమక పెడుతున్నాయి. చీమకుర్తి మండలం గాడిపర్తివారిపాలెం బదులుగా తాళ్లూరు వైపు రహదారిలో బోర్డులో గాడిపాటివారిపాలెం అని, ఒంగోలు వైపు మార్గంలో ఉన్న బోర్డులో గాడిపత్తివారిపాలెంగా తప్పుల తడకలుగా నమోదైంది. తాళ్లూరు నుంచి గంగవరానికి ఆరు కి.మీల దూరం ఉండగా వీకే ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన బోర్డులో తొమ్మిది కి.మీలుగా నమోదైంది. ఈ విషయమై ర.భ.శాఖ ఏఈ రఫీని వివరణ కోరగా.. వెంటనే విచారించి సూచిక బోర్డుల్లో మార్పులు చేయిస్తామని తెలిపారు. **–న్యూస్‌టుడే, తాళ్లూరు**

జీవిత బీమా ఏజెంట్ల నిరసన

కనిగిరి: ఐఆర్‌డీఏ ఏక పక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ శుక్రవారం ఎల్ఐసీ ఏవోఐ (సీఐటీయూ అనుబంధం) ఏజెంట్లు యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఐసీ శాటిలైట్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. యూనియన్ జోనల్ కమిటీ సభ్యులు సి.ఎం.కొండయ్య మాట్లాడుతూ.. ఏజెంట్ల యూనియన్‌తో సంప్రదింపులు జరపకుండా ఐఆర్‌డీఏ ఈ నెల 1 నుంచి నూతన విధానాలను తీసుకొచ్చిందన్నారు. వీటివల్ల ఏజెంట్లకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. అనంతరం శాటిలైట్ శాక మేనేజర్ సుబ్బయ్యకు వినతిపత్రం అందజేశారు.

గోకులం షెడ్లు నిర్మిస్తేనే బిల్లుల మంజూరు

తాళ్లూరు: రాష్ట్ర ప్రభుత్వం పశు సంపద అభివృద్ధిలో భాగంగా రైతులకు రాయితీలపై గోకులం షెడ్లను మంజూరు చేసిందని, ఉపాధి హామీ పథకం ఏపీవో మురళి తెలిపారు. రైతులు విధిగా కొత్తగా షెడ్లను నిర్మిస్తేనే బిల్లులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. పాత షెడ్లను చూపించి బిల్లులు చేయిస్తారన్న అపోహను రైతులు వదలి వేయాలన్నారు. షెడ్ల నిర్మాణం సందర్భంగా జియో ట్యాగింగ్ కూడా చేయిస్తామన్నారు. తాళ్లూరులోని ఉపాధి కార్యాలయంలో శుక్రవారం షెడ్ల నిర్మాణానికి సంబంధించి రైతులకు అంద జేస్తున్న రాయితీలపై అవగాహన కల్పించారు.

ఇసుక కొరతతో కార్మికులకు పనులు లేవు

పామూరు, న్యూస్‌టుడే: గత ఎన్నికల సమయంలో ఇసుక విధానంపై ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్మల పాటి మాల్యాద్రి డిమాండ్ చేశారు. శుక్రవారం పామూరులో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 120 రోజులు అయినా ఇసుక విధానం అమలుకాక పోవడం దురదృష్టకరమన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ట్రాక్టరు ఇసుక రూ. 3500 ఉంటే ప్రస్తుతం రూ.6 వేలకు పెరిగిందన్నారు. ఇసుక కొరత వల్ల కార్మికులకు పనులు లేకుండా పోయాయన్నారు. వెంటనే ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలన్నారు.

మద్యం సీసాల స్వాధీనం

కురిచేడు, న్యూస్‌టుడే: అక్రమంగా మద్యం అమ్ముతున్న ఓ వ్యక్తి నుంచి 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివ తెలిపారు. మండలంలోని కల్లూరు గుట్టమీదపల్లిలో దేవయ్య అనే వ్యక్తి శుక్రవారం కురిచేడు మద్యం దుకాణంలో కొనుగోలు చేసి తన నివాసంలో పెట్టి ఇతరులకు అమ్ముతున్నాడనే సమాచారంతో వెళ్లి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

కొండపి ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ


రామాంజనేయులు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి ఎంపీడీవోగా బి.రామాంజనేయులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాపట్ల జిల్లా జే.పంగులూరు మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. మండలంలో పంచాయతీ కార్యదర్శుల కొరత ఎక్కువగా ఉందని, ఉన్నవారితో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

కురిచేడు ఎంపీడీవోగా విజయ్‌శేఖర్..



కురిచేడు, న్యూస్‌టుడే: కురిచేడు ఎంపీడీవోగా పి.విజయ్‌శేఖర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా కందుకూరు నుంచి ఇక్కడికి వచ్చినట్లు ఆయన తెలిపారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

దర్శి ఇన్‌ఛార్జి ఈవోఆర్డీగా సుధాకర్..

దర్శి, న్యూస్‌టుడే: మండల ఇన్‌ఛార్జి ఈవోఆర్డీగా ఆవుల సుధాకర్, సీనియర్ సహాయకులుగా ఎస్.సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని కొత్తపల్లి పంచాయతీ కార్యదర్శిగా ఆయన పనిచేస్తున్నారు. ముండ్లమూరు మండలంలో సీనియర్ సహాయకుడిగా పని చేస్తున్న సత్యనారాయణ బదిలీపై దర్శికి వచ్చారు. వారిద్దరినీ పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది సత్కరించి అభినందనలు తెలిపారు.

తాళ్లూరు ఈవోఆర్డీగా సుందరరామయ్య..



తాళ్లూరు, న్యూస్‌టుడే: తాళ్లూరు మండల ఈవోఆర్డీగా కె.సుందరరామయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సీఎస్‌పురం మండలంలో పనిచేస్తున్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన కేజీఎస్.రాజును కురిచేడు మండలానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా సుందరరామయ్య మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

ఆర్ఐగా మూర్తి.. : ముండ్లమూరు: మండల ఆర్ఐగా పీవీఎస్సార్ మూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తాళ్లూరు తహసీల్దారు కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఆర్ఐ వరప్రసాద్ తాళ్లూరు మండల సీనియర్ సహాయకులుగా బదిలీ అయ్యారు. మండల సర్వేయరుగా సీహెచ్.కోటంరాజు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో విధుల్లో చేరారు. దర్శి మండలం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

క్రీడా పోటీల్లో ఉపాధ్యాయినుల ప్రతిభ


పతకాలు, ప్రశంసాపత్రాలతో మహిబూన్, కల్పన, కవిత

కనిగిరి, న్యూస్‌టుడే: యూటీఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరులో రాష్ట్ర స్థాయిలో శుక్రవారం ఉపాధ్యాయులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో కనిగిరికి చెందిన ఉపాధ్యాయినులు సత్తా చాటారు. మహిబూన్ షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం, 200 మీటర్లు, 100 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయ స్థానాల్లో నిలిచారు. కల్పన స్పీడ్ వాక్‌లో ద్వితీయ స్థానం, 100 మీటర్ల పరుగుపందెంలో తృతీయ స్థానం సాధించారు. కవిత స్పీడ్ వాక్‌లో తృతీయ స్థానం పొందారు. కనిగిరి డివిజన్ తరఫున రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన ముగ్గురు ఉపాధ్యాయినులను యూటీఎఫ్ నాయకులు అభినందించారు.

6న ఉచిత నేత్ర వైద్య శిబిరం

దొనకొండ, న్యూస్‌టుడే: దొనకొండలోని ఆర్సీఎం పాఠశాలలో ఈ నెల 6న ఉచిత కంటి వైద్య శిబిరం తెదేపా నాయకురాలు గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పెదకాకానిలో ఉన్న శంకర కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తారని, శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఆసుపత్రికి తీసుకువెళ్లి చేస్తారన్నారు. దర్శి నియోజకవర్గంలోని ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయ పరిసరాలు శుభ్రం

ఈనాడు కథనానికి స్పందన


బ్లీచింగ్ చల్లుతున్న పారిశుద్ధ్య కార్మికులు

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని వివిధ దేవాలయాలకు భక్తులు వెళ్లాలంటే సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న తీరుపై 'ఈనాడు'లో 'పరిసరాలు ఇలా .. పూజలెలా' అనే శీర్షికతో శుక్రవారం కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్‌రసూల్ ఆలయాల వద్ద శుభ్రం చేయించారు. దారువులో వ్యర్థాలను కార్మికులతో తీయించారు. దీంతోపాటు కనకదుర్గమ్మ కోవెల, ఈశ్వరీ మాత ఆలయం, బ్రహ్మంగారి దేవస్థానం, అంకాళేశ్వరి ఆలయం వద్ద వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్ చల్లించారు.

కనిగిరి

•కనిగిరి •దర్శి •కొండపి

మేమున్నాం.. మీకు తోడుగా..
కనిగిరి : 8008574114, దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

పీసీపల్లి, న్యూస్‌టుడే:

సమస్య: మండలంలోని ముద్దపాడు పంచాయతీ పరిధిలోని కొత్తముద్దపాడుకు మూడేళ్లుగా సాగర్ నీరు రావడం లేదు. దీంతో తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నాం. కుళాయిల వద్ద పిచ్చిమొక్కలు ఆవరించాయి. సాగర్ నీరు సరఫరా అయ్యేలా చూడగలరు. –స్థానికులు

సమాధానం: సంబంధిత అధికారులతో చర్చించి నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటాం. –ఎం.అరుణకుమారి, సర్పంచి

గాలివాన బీభత్సం

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రాత్రి ఈదురు గాలులతో పాటు భారీ వర్షం కురిసింది. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని రీతిలో భారీగా గాలులు వీచాయి. గుంటిగంగ సమీపాన మాధవరానికి చెందిన ఐ. శ్రీనివాసరెడ్డి, ఎన్.నాగిరెడ్డి, మరికొందరు రైతులు ఎంతో ఆశతో బొప్పాయి పంటను సాగు చేపట్టారు. ఆ తోటల్లోని మొక్కలు గాలుల ధాటికి విరిగి నేలపై పడిపోయాయి. రైతు శ్రీనివాసరెడ్డి రెండున్నర ఎకరాల్లో సాగుచేయగా సుమారు రెండు వందల మొక్కలు దెబ్బతినడంతో లబోదిబోమంటున్నారు.



విరిగి పడిన బొప్పాయి మొక్కలను చూపుతున్న రైతు శ్రీనివాసరెడ్డి

పొగాకు గరిష్ఠ ధర రూ.358

టంగుటూరు: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం 607 బేళ్ల కొనుగోలు జరిగాయి. రైతులు 760 బేళ్లను తీసుకురాగా.. అందులో 153 బేళ్లను తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ.358, కనిష్ఠ ధర రూ.140లు పలికిందని వేలంకేంద్ర నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు. ◗ కొండపి గ్రామీణం: కొండపి వేలం కేంద్రంలో ఆఖరి రౌండ్ చివరి రోజు రైతులు 1,531 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 1,195 బేళ్లను కొనుగోలు చేశారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.358, పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు.


టంగుటూరు: గాయత్రీదేవిగా వల్లూరమ్మ


తాళ్లూరులో వాసవీ అమ్మవారు


దర్శి: కనకదుర్గమ్మకు రూ.42 లక్షలతో అలంకరణ


రూ.3 లక్షలతో పామూరు వాసవీమాతకు అలంకరణ

గాయత్రీ.. నమోస్తుతే..!

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం కనిగిరి, కొండపి, దర్శి నియోజకవర్గాల్లోని పలు ఆలయాల్లో అమ్మవారు గాయత్రీదేవి, లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కనిగిరిలోని అంకాళేశ్వరి, పోలేరమ్మ, ఈశ్వరీమాత, కనకదుర్గమ్మ, వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయాల్లో కలశ స్థాపన పూజలు జరిగాయి. మహిళలు లలిత సహస్రనామ పారాయణం చేశారు. పోలేరమ్మ ఆలయంలో కోలాటం ప్రదర్శించారు. గుంటిగంగలో గంగాభవాని అమ్మవారిని రాజరాజేశ్వరిదేవిగా అలంకరించారు. ముండ్లమూరు మండలం మారెళ్ల శివాలయంలో కుంకుమార్చనలు చేశారు. దర్శిలోని కనకదుర్గమ్మ ఆలయంలో సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. దర్శిలో పోలేరమ్మ తల్లి వేదమాత గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

–న్యూస్‌టుడే, బృందం


కనిగిరి పోలేరమ్మ తల్లి

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు


ఒంగోలు: బాలా త్రిపుర సుందరీ దేవిగా జ్వాలాముఖి అమ్మవారు


ప్రత్యేకాలంకరణలో కోదండరామస్వామి


ఎస్ఎన్‌పాడు: పార్వతి దేవికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

అమ్మ వైభవం.. అంతటా సంబరం

న్యూస్‌టుడే బృందం: దసరా నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లోని వివిధ ఆలయాల్లో రెండో రోజైన శుక్రవారం భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలకరించి విశేషంగా పూజలు నిర్వహించారు. భక్తులు దేవతామూర్తులను దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సంతనూతలపాడులోని త్రిపురాంతక స్వామి ఆలయంలో అమ్మవారిని బాలత్రిపుర సుందరి దేవీ అలంకరించారు. చీమకుర్తిలోని హరిహర క్షేత్రం, ఇసుకవాగు శివాలయం, నగరేశ్వర స్వామి ఆలయాల్లో అమ్మవార్లు శుక్రవారం గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీలు భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. చెన్నకేశవ స్వామి ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. లాయర్ పేట సాయిబాబా మందిరంలో గాయత్రి దేవిపూజలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి హారతులు పట్టారు.


లాయర్‌పేట సాయిబాబా మందిరంలో గాయత్రి అమ్మవారికి హారతులు ఇస్తున్న మహిళలు.


మద్దిపాడు: గాయత్రిదేవీగా అమ్మవారు


చీమకుర్తి హరిహర క్షేత్రంలో విశేషాలంకరణలో..


ఒంగోలు: ప్రత్యేకాలంకరణలో..

14 నుంచి ఉపాధి హామీ పనులు ముమ్మరం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకం కింద మంజూరైన కొత్త పనులను ఈ నెల 14 నుంచి 21వ తేది లోపు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం డ్వామా, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆగస్టు 23న జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించి, 2024-25 సంవత్సరానికి ఉపాధిహామీ పథకం కింద 935 కొత్త పనులు చేపట్టేలా రూ.110 కోట్లకు ఆమోదించినట్లు తెలిపారు. మంజూరైన పనులు వారం రోజుల్లో ఏ రోజు ఏ పనికి శంకుస్థాపన చేయనున్నారో షెడ్యూల్ రూపొందించాలన్నారు. సమావేశంలో డ్వామా పీడీ జోసెఫ్ కుమార్, పీఆర్ ఎస్ఈ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

వసతి గృహం.. సమస్యలు అనేకం..

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే

వసతి గృహాలు అవస్థల నిలయాలుగా మారాయి. కనీస మౌలిక వసతుల నోచుకోవడం లేదు. నగరంలోని అంజయ్యరోడ్డులో ఉన్న సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతిగృహంలో సమస్యలు తిష్ట వేశాయి. 100 మంది విద్యార్థులు ఉంటున్న ఈ వసతి గృహాన్ని గత వైకాపా ప్రభుత్వం గాలికొదిలేసింది. ప్రస్తుతం ఒక గదిలో 20 విద్యార్థులు ఉంటున్నారు. అందులో ఒక్క పంక, విద్యుత్తు దీపం మాత్రమే పనిచేస్తున్నాయి. రాత్రి సమయంలో చదువుకోవడానికి వారు ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వం బెడ్లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో ఇంటి నుంచి తెచ్చుకున్న చాపలు మీదే పడుకుంటున్నారు. మంచినీటి కోసం వారు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. రంగరాయుడు చెరువు దగ్గరకు వెళ్లి డబ్బాలతో నీటిని పట్టుకుంటున్నా దుస్థితి నెలకొంది. ఆర్వో ప్లాంట్ కోసం ఏర్పాటు చేసిన గదిని వంట చేయడానికి ఉపయోగిస్తున్నారు. స్నానపు గదులు పరిస్థితి మరీ అధ్వానంగా ఉన్నాయి. పక్కనే అనుకుని ఉన్న పాత వసతి గృహం శిథిలావస్థకు చేరింది. అందులో పెచ్చులూడి పడుతున్నాయి. కరెంట్ స్విచ్ బోర్డులు పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. తినే అన్నం సైతం నాసికరంగా ఉంటోందని విద్యార్థులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం వసతి గృహంలో కనీస సదుపాయాలు కల్పించాలని వారు కోరుతున్నారు.



ఆర్వో ప్లాంట్ గదిని వంటశాల ఉపయోగిస్తున్న దృశ్యం


అధ్వానంగా స్నానపు గదులు

వాకింగ్ ట్రాక్ పరిశీలన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒకటో వేసవి చెరువు మీద వాకింగ్ ట్రాక్‌ను వినియోగానికి అనువుగా తయారు చేయాలని వాకర్లు నగరపాలక కమిషనర్ వెంకటేశ్వరరావును కోరారు. శుక్రవారం వేసవి చెరువు పరిశీలనకు వెళ్లిన సమయంలో వాకర్లు ఆయన్ను కలిసి సమస్యలు విన్నవించారు. ట్రాక్ ఎత్తు పల్లాలు ఉండడం వల్ల నడకకు ఇబ్బందిగా ఉందన్నారు. చిన్నవర్షం పడినా బురదమయం అవుతుందన్నారు. మొక్కలకు నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన డ్రిప్ పనిచేయడం లేదని చెప్పారు. రంగారాయుడు చెరువ కట్టమీద మాదిరిగానే వర్షం పడినప్పుడు తలదాచుకోడానికి షెడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.


వాకింగ్ ట్రాక్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

శుభ్రత లోపం.. వ్యాధుల భయం..

ఒంగోలు గ్రామీణం, కొత్తపట్నం, న్యూస్‌టుడే

● ఆసుపత్రులకు వరుస కడుతున్న ప్రజలు

ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా అడపాదడపా వానలు పడుతున్నాయి. ఓ వైపు వాతావరణంలో మార్పుల వల్ల విష జర్వాలు ప్రబలుతున్నాయి. మరోవైపు నీరు పారేందుకు కాలువలు లేకపోవడంతో మురుగు నిలిచిపోతోంది. దోమలు, ఈగలు వ్యాప్తి చెందుతున్నాయి. వర్షాలకు చెరువులు, కుంటల్లోకి కలుషితమయ్యే నీరు తాగుతున్నారు. పైగా క్లోరినేషన్ చేయడం లేదు. దీంతో రోగాలు వెంటాడుతున్నాయి. కొత్తపట్నం మండలం మోటుమాల, రాజుపాలెం, ఈతముక్కల ఎస్టీ కాలనీ, మడనూరు, పట్టపు పాలెంలో ఈ ఏడాది డెంగీ కేసులు నమోదయ్యాయి. ఒంగోలు మండలం కరవది, గుండాయపాలెం, పాతపాడు తదితరుల్లో గ్రామాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి.


ఒంగోలు మండలం కరవది గ్రామంలో నీటి నిల్వ తొట్టెల శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న ఏఎన్ఎంలు

నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు...

ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో కాలానుగుణ వ్యాధులు విజృంభిస్తున్నాయి. డెంగీ, డయేరియా, మలేరియా లక్షణాలతో పెద్ద ఎత్తున రోగులు ఆసుపత్రులకు వరుస కడుతున్నారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలులోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలకు వెళ్తున్నారు. రెండు వేల మందికి విషజ్వరాలు సోకాయి. చీమకుర్తి గ్రానైట్ క్వారీ ప్రాంతాల్లోనూ నీటి నిల్వల కారణంగా జ్వర బాధితుల సంఖ్య అధికంగా ఉంటోంది. అనుమానిత విషజ్వర బాధితులు రక్త పరీక్షలు చేయించుకునేవారు ల్యాబ్‌లకు వద్దకు వెళ్తుడటంతో అక్కడ కూడా రద్దీ పెరిగింది. ప్రత్యేకించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వారికి సరిపడ వైద్య సామాగ్రి ఉండటం లేదు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్లలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండటం లేదు. ఇంటింటా సర్వే ద్వారా జ్వర పీడితులను గుర్తించి వైద్యాధికారులకు సమాచారం ఇవ్వడంలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలున్నాయి.


కొత్తపట్నం మండలం పల్లెపాలెంలో రోడ్డు మార్జిన్‌లో నిలిచిన మురుగు నీటిని పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

దోమలపై యుద్ధమేదీ..

ఏటా వర్షాకాలానికి ముందే వైద్య, ఆరోగ్య శాఖ; పంచాయతీ, పురపాలకశాఖ అధికారులు సంయుక్తంగా కాలానుగుణ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టేవారు. పారిశుద్ధ్య వారోత్సవాలు, వ్యాధులకు సంబంధించిన మాసోత్సవాలు జరిపేవారు. క్షేత్రస్థాయిలో ఇంటి పరిసర ప్రాంతాల్లో కొబ్బరి బొండాలు నిల్వ లేకుండా, తొట్టె, పీపాల్లో నీరు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించేవారు. వైకాపా ప్రభుత్వ నిర్వాకంతో పంచాతీయలు, మున్సిపాలిటీల్లో ఎక్కడా నిధులు అందుబాటులో లేవు. దీంతో పాలకవర్గాలు బ్లీచింగ్ కూడా కొనుగోలు చేయలేని పరిస్థితి. ప్రస్తుతం ఎక్కడికక్కడే వ్యర్థాలు, చెత్త దర్శనమిస్తున్నాయి. పల్లెల్లో, మున్సిపాలిటీ పరిధిలోని శివారు కాలనీల్లో వైద్య శిబిరాలు నిర్వహణ సైతం అంతంతమాత్రంగానే ఉంది. దీంతో రోగుల సంఖ్య మరింత పెరుగుతుంది. దోమల బెడద నుంచి కొంత మేర ఉపశమనం కల్పించాలన్నా ఉద్దేశంతో గతంలో గ్రామ పంచాయతీలకు ఫాగింగ్ యంత్రాలు సమకూర్చారు. ప్రతి 15 రోజులకోసారి ఫాగింగ్ చేయాల్సి ఉంది. వాటి నిర్వహణకు నిధుల కొరత కారణంగా ఎక్కడా పనిచేయడం లేదు.

ఉచిత ఇసుక హామీ అమలు చేయాలంటూ ఆందోళన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు స్థానిక కలెక్టరేట్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇసుక బంగారమైందని.. ఎక్కడా దొరకడం లేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని ఇసుక నిల్వలన్నీ అధికార పార్టీ నాయకులు తీసుకెళ్లారని ఆరోపించారు. అధికారులు చెబుతున్న మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోయిందని విమర్శించారు. ఎన్నికల హామీ మేరకు రాజకీయాలకతీతంగా ఉచిత ఇసుక సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉద్ధృతం చేయనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ మాబు, జీవీ. కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, పి.వెంకటరావు, కెజీ.మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

వాహనాల మళ్లింపు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడలోని కనక దుర్గమ్మ గుడి ఆలయంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా జాతీయ రహదారిపై ఒంగోలు నగర పరిధిలోని త్రోవగుంట వద్ద వాహన ట్రాఫిక్‌ను మళ్లించారు. విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్టణం వెళ్లే వాహనాలను చీరాల, బాపట్ల మీదగా వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. అందుకు అనుగుణంగా బారికేడ్లు ఏర్పాటు చేశారు.

ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన పొనుగుపాటి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగించిన మహోన్నతమైన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే పొనుగుపాటి కోటేశ్వరరావు అని ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ తెలిపారు. పొనుగుపాటి స్వగ్రామం పోతవరంలో శుక్రవారం ఆయన వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొనుగుపాటి తన సేవలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని అని కొనియాడారు. ముందుగా గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి ఎమ్మెల్యేపాటు పలువురు తెదేపా నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా నాయకులు దీపీ పున్నారావు, గుమ్మడి సాయిబాబా, పొనుగుపాటి అమర్‌నాథ్, నార్నే శరత్, నార్నే అంజయ్య, అవినాష్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

ఒంగోలు నగరం: రాష్ట్ర ఉన్నత విద్యామండలి డిగ్రీ స్పాట్ ప్రవేశాలకు అవకాశం కల్పిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసిందని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.కల్యాణి తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి నేరుగా కళాశాలల్లో చేరవచ్చన్నారు. దామచర్ల సక్కుబాయమ్మ మహిళా కళాశాలలో ప్రవేశాలకు ఆసక్తి కలిగినవారు రిజిస్ట్రేషన్ కోసం కళాశాలకు రావాలన్నారు. ఫీజు అన్ని కేటగిరీలకు కలిపి రూ.400 చెల్లించాలన్నారు. ఈ నెల ఏడో తేదీ నుంచి 9 వరకు, రూ.100 ఆలస్య రుసుంతో 10 నుంచి 12వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. అన్ని ఒరిజనల్ ధ్రువపత్రాలు, మూడు సెట్లు జిరాక్స్ కాపీలు సమర్పించాలన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ చోదకుడి మృతి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తూ ఓ ట్రాక్టర్ చోదకుడు జారిపడి మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట గ్రామానికి చెందిన తేళ్ల సామియేలు(31) శుక్రవారం ట్రాక్టర్ ద్వారా ఒంగోలు నగరం నుంచి ఎరువు తీసుకుని కొప్పోలు గ్రామ సమీపంలోని పొలాలకు బయలుదేరారు. మార్గమధ్యలో ఇందిరమ్మ కాలనీ వద్దకు రాగానే అతివేగంగా వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ ప్రమాదవశాత్తూ జారి కింద పడ్డారు. అదే సమయంలో వాహనం టైర్ అతని మీదుగా వెళ్లడంతో అక్కడకక్కడే మృతి చెందారు. అనంతరం ట్రాక్టర్ రోడ్డు అంచుల్లోని విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. సమాచారం తెలుసుకున్న తాలుకా పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

కారుమంచి మేజర్ గేటు ఏర్పాటు పనులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: సాగరు ఒంగోలు బ్రాంచి కాలువ కారుమంచి మేజర్‌కాలువ హెడ్ వద్ద కొట్టుకు పోయిన గేటును తిరిగి ఏర్పాటుకు ప్రవాస భారతీయుడు నల్లూరి వెంకట శేషయ్య చొరవ చూపారు. ఆ మేరకు రైతాంగానికి మేలు చేకూరనుంది. ఓబీసీపై కారుమంచి కాలువ ప్రారంభం (హెడ్) వద్ద తలుపు కొన్నేళ్లుగా లేదు. గతంలో మున్సిపల్ ఇంజనీరింగు విభాగం వారు జేసీబీతో ఆయా తూములను పూడ్పించే సమయంలో ఈ గేటు దెబ్బతింది. అప్పటి నుంచి మట్టి,ఇసుక మూటలతోనే కారుమంచి మేజర్‌హెడ్ వద్ద తూమును మూయడం, తీయడం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆయకట్టు రైతులు ప్రవాస భారతీయులు శేషయ్య దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆయన సుమారుగా రూ.2 లక్షలు వెచ్చించి హెడ్ వద్ద కాంక్రీటు పనులు చేయించారు. కొత్తగా గేటు తయారు చేయించారు. శనివారం ఉదయం ఈ తలుపు తూముకు వద్ద బిగించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

తాగునీరు అందించాలని వినతి

చీమకుర్తి, న్యూస్‌టుడే: రామతీర్థం జలాశయం నుంచి తమ గ్రామానికి సాగరు నీరు సరఫరా దిశగా చర్యలు చేపట్టాలని చీమకుర్తి మండలం కెవీ పాలెం ఎంపీటీసీ సభ్యురాలు వేమా అశ్విని ఎంపీడీవో రాఘవేంద్రకు వినతి పత్రం అందజేశారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా పైపులైను నిర్మాణ పనులు చేపట్టామని.. త్వరలో గ్రామానికి నీటి సరఫరా చేయిస్తామంటూ మండల పరిషత్తు సమావేశాల్లో తాగునీటి సరఫరా విభాగం అధికారులు చెబుతున్నా.. ఆ దిశగా చర్యలు లేవని ఆమె పేర్కొన్నారు.

బూచేపల్లిని కలిసిన వైకాపా నేతలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: వైకాపా జిల్లా అధ్యక్షుడిగా బూచేపల్లి శివప్రసాదరెడ్డిని జిల్లాలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రమాణం స్వీకారం చేశారు. ఎంపీపీ వాకా అరుణా కోటిరెడ్డి ఆధ్వర్యంలో మండల వైకాపా నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని ఆయన్ను అభినందనలు తెలిపారు.

అటవిక దాడులు తగదు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గాజాలో ఇజ్రాయిల్ జాతి హననానికి పాల్పడుతోందని.. ఆటవిక దాడులను తక్షణమే ఆపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగంభవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇజ్రాయిల్ క్రూరమైన దాడులకు 42 వేల మందికిపైగా పాలస్తీనీయులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్పులకు స్వస్తి పలకాలని కోరుతూ ఈ నెల 7న వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో వామపక్ష నాయకులు సయ్యద్ హనీఫ్, కె.వీరారెడ్డి, కె.వెంకటేశ్వర్లు, జీవీ.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు పాల్గొన్నారు.

15లోపు బాణాసంచా విక్రయాలకు దరఖాస్తులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: దీపావళి పండగను పురస్కరించుకుని జిల్లాలో బాణా సంచా విక్రయించేందుకు ఆసక్తి కలిగిన వ్యాపారులు తాత్కాలిక లైసెన్స్ కోసం ఈ నెల 15వ తేదీలోపు మీ సేవా కేంద్రాలు కానీ, సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని డీఆర్వో శ్రీలత తెలిపారు. దరఖాస్తుదారులు తమ పూర్తి చిరునామా, ఆధార్‌కార్డు, మూడు ఫొటోలతో ఇతర సమాచారాన్ని జతపరచాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, ఒక టిప్పర్‌ని నాగులుప్పలపాడు ఎస్సై శ్రీకాంత్ తమ సిబ్బందితో శుక్రవారం జాతీయ రహదారిపై పట్టుకున్నారు. రెండు వాహనాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని ఎస్సై హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఒంగోలు నగరం: 8008574067 ఒంగోలు గ్రామీణం : 8008564455

ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766

ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

మద్దిపాడు,న్యూస్‌టుడే:

?: మండల పరిధిలోని గుండ్లాపల్లి వద్ద గల ఘుడియాపూడి, గార్లపాడు పునరావాస కాలనీలో నిర్మించిన అంతర్గత రోడ్డుల మీదనే గేదెలు, జీవాల ఎరువులను కుప్పలుగా దిబ్బలను పెట్టారు. ఆ మార్గంలో రాకపోకలు సాగించే ఇబ్బంది పడుతున్నారు. – ఎం వెంకట్రావు , గార్లపాడు పునరావాస కాలనీ.

✓: పారిశుద్ధ్య కార్మికులను పంపి ముందు ఎరువుల దిబ్బలను అంతర్గత రోడ్డుల మీద నుంచి తొలగింపజేస్తాం.

– పి స్వప్న. ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి, గార్లపాడు పునరావాస కాలనీ.

మద్దిపాడు, న్యూస్‌టుడే:

?: మండలంలోని తెల్లపాడు గ్రామంలో హరిజనవాడలో కాలువల్లో మురుగు పేరుకుపోయింది. దీంతో దోమలు పెరిగి ఇబ్బంది పడుతున్నాం. అధికారులు స్పందించి మురుగును తొలగించగలరు. – మేరిగ సుబ్బారావు, తెల్లపాడు గ్రామస్థుడు

✓: వెంటనే మా పారిశుద్ధ్య సిబ్బందిని పంపి మురుగు కాలువల్లో పూడికలు తీయిస్తాం. – నీలిమ, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, దొడ్డవరం


రక్షిత పథకం.. అందని జలం

మద్దిపాడు, న్యూస్‌టుడే:

మద్దిపాడు గ్రామస్థులు తాగునీటి అవసరాలకు ఇబ్బంది పడుతున్నారు. 2009-14 సమయంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దిపాడులో తాగునీటి ఎద్దడి నివారణ లక్ష్యంగా ఓవర్ హెడ్ ట్యాంక్‌ను నిర్మించింది. నీటి సరఫరా కోసం పక్కనే ఉన్న చెరువును గుర్తించినా ఆ ప్రదేశంలో నీటి లభ్యత లేకపోవడంతో సమస్య తలెత్తింది. గ్రామంలో జాతీయ రహదారికి పడమరవైపున ఉన్న ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ పరిధిలో సుమారు 2,500 నుంచి 3,000 మంది ప్రజలు నివాసముంటారు. సుమారు 90వేల లీటర్ల నీటి సామర్థ్యంతో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన పథకం మరుగున పడింది. అప్పటి నుంచి గ్రామస్థులు మంచి నీటిని కొనుగోలు చేసి గొంతు తడుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఒక బిందె రూ. 10లు, ఒక బబుల్ రూ12లకు తాగునీటిని పెట్టి కొనుక్కుంటున్నారు. నలుగురు కుటుంబ సభ్యులు ఉన్న వారైతే రోజుకు రెండు బబుల్స్ అవసరమవుతున్నాయి. ఇలా నెలకు 720 రూపాయిలు తాగునీరు కోసం ఖర్చు చేయాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తాగునీటి ట్యాంకు వినియోగంలోకి తీసుకరావాలని కోరుతున్నారు.


నిరుపయోగంగా తాగునీటి ట్యాంక్


ఇంత వరకూ నీరు రాలేదు...



దాదాపు 12 సంవత్సరాల కిందట ఓవర్ హెడ్ ట్యాంక్‌ను నిర్మించారు. దీంతో మంచి నీటికి ఢోకా ఉండదనుకున్నాం. అంతే ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ట్యాంకు నుంచి నీరు వచ్చింది లేదు.. మేము తాగింది లేదు. అధికారులు ఎప్పుడో రెండు, మూడు సార్లు ట్యాంక్ ద్వారా నీరు సరఫరా చేశామని చెబుతున్నారు. కానీ ఇప్పటి వరకు సరఫరాను చూడలేకపోయాము.

– పొంద్రి సుబ్బయ్య , యాదవ పాలెం మద్దిపాడు

వినియోగంలోకి తీసుకురావాలి...



ఇటీవల గ్రామంలో జలజీవన్ పథకం ద్వారా ఇంటింటికి పైపులు వేశారు. ఆ పైపులను ట్యాంకుకి కలిపి తాగునీరు ఇస్తారని సంవత్సర కాలంగా చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఓవర్ హెడ్ ట్యాంక్‌ను వినియోగంలోకి తెచ్చి మంచినీరు సరఫరా చేయాలి.

–షేక్ దౌలత్ ఇందిరమ్మ కాలనీ, మద్దిపాడు

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

అధికారుల బాధ్యతల స్వీకరణ

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడు మండల ఎస్సైగా అజయ్‌బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో ఎస్సైగా పనిచేస్తున్న దేవకుమార్ వీఆర్‌కు బదిలీ కాగా.. ఆయన స్థానంలో వీఆర్‌లో ఉన్న అజయ్‌బాబు మండలానికి కేటాయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, శిరస్త్రాణాలను ధరించాలని సూచించారు. ● మండల ఎంపీడీవోగా సురేష్‌బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొరిశపాడులో పనిచేస్తున్న సురేష్‌బాబు సంతనూతలపాడుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తెదేపా మండలాధ్యక్షుడు మద్దినేని హరిబాబు, నాయకులు అడక స్వాములు, పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆయన్ను కలిసి పుష్ప గుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలిపారు.



ఎస్సై అజయ్‌బాబు

వానొస్తే.. రాలేం.. పోలేం..

చీమకుర్తి, న్యూస్‌టుడే: గ్రానైట్ క్వారీలు, కంకర మిల్లుల పరిధిలోని ఒంగోలు- కర్నూలు రహదారి వర్షం కురిసినప్పుడు చిన్నపాటి వాగును తలపిస్తోంది. ఆ సమయంలో వాహనదారులు ఇక్కట్ల పాలవుతున్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న వాగులు, వంకలు ఆక్రమణలకు గురైన నేపథ్యంలో నీరు పోయే మార్గం లేక రోజుల పర్యంతరం రోడ్డుపైనే నిలిచి ఉంటోంది. అదే సమయంలో అనుమతులకు మించిన గ్రానైట్ రాళ్ల బరువుతో రాకపోకలు సాగించే వాహనాల కారణంగా రహదారి గోతులమయంగా మారుతోంది. రాత్రి వేళ గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆయా శాఖల అధికారులు చొరవ చూపి రహదారికి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



వీవా గ్రానైట్ సమీపంలో రహదారిపై చేరిన వర్షపు నీరు

ప్రభుత్వ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు 48 మంది స్పోకెన్ ట్యుటోరియల్ ఆన్‌లైన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. జేకేసీ సహకారంతో ఆన్‌లైన్ శిక్షణ పొందిన విద్యార్థులు నిర్వహించిన పరీక్షకు హాజరయ్యారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డి. కల్యాణి శుక్రవారం అభినందించారు. లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టం సర్టిఫికేట్ కోర్సు వల్ల భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఏవీ రాజ్యలక్ష్మి, జేకేసీ మెంటార్ జేఎన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.